15. 3. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 278 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

- డిజిటల్ ఎకానమీకి సాంకేతిక సహకారం
- మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ

**హైదరాబాద్,మార్చి14 వెలుతురు:**
టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్

2 లో..

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

- గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్
- దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి
- అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



**గౌహతి,మార్చి14 వెలుతురు:**
మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి.

2 లో..



# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

- కరీంనగర్ మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
- స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ

**కరీంనగర్,మార్చి14 వెలుతురు:**
కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర

2 లో..





# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

- కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు
- సామాజిక మాధ్యామాల్లో దుష్ప్రచారం
- ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన

**హైదరాబాద్,మార్చి14 వెలుతురు:**
హైదరాబాద్,మార్చి14 : తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్టిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్

2 లో..



## అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

- మరోమారు గరిష్ట విద్యుత్ సరఫరా
- అవసరాలను ఎదుర్కొనే సత్తా ఉందన్న భట్టి

2 లో..

# ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

- రైతులు దండిగా ఆయిల్ పామ్ సాగు చేయాలి,
- నర్మెట్ల ఆయిల్ పామ్ సందర్శించిన మంత్రులు,
- 22న సిఎం చేతుల మీదుగా ప్రారంభిస్తున్నాం,
- వెల్లడించిన తుమ్మల నాగేశ్వర రావు

**సిద్దిపేట,మార్చి14 వెలుతురు:**
రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా


2 లో..



## భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

- హర్మూజ్ దాటి భారత్ వైపు రాక
- ఇరాన్ సహకారంతో సురక్షితంగా నౌకాయానం
- వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

3 లో..




# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు




- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు,
- మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ,
- కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు,
- సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి
- వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు,
- ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకు ప్రాధాన్యం
- రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు,
- బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి,
- రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్

10 లో..

## బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

- దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమం
- పజాసేవకోసం రాజకీయాల్లోకి రాక
- భారత రాజ్యాంగం వల్లే ఇది సాధ్యం
- ఢిల్లీలో జరిగిన షీ స్పార్క్ 2026 ' కార్యక్రమంలో సీతక్క





# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

- గిరిజన హక్కుల పరిరక్షణె ధ్యేయం,
- గిరిజనులతో మాటామంతి'లో జనసేనాని

**పాడేరు,మార్చి14 వెలుతురు:**
ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణెళి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ

2 లో..

# శబరిమలలో మహిళలకు ప్రవేశం

- 50 ఏళ్ల లోపు వారికి అనుమతి కుదరదు,
- సుప్రీంకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం



**తిరువనంతపురం,మార్చి14 వెలుతురు:**
50 ఏళ్లలోపు మహిళల్ని శబరిమల ఆలయంలోకి అనుమతించే అంశంపై కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల్ని ఆలయంలోకి అనుమతించకూడదని నిర్ణయిం చింది. ఈ మేరకు కేరళం సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో దీనిపై ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. భక్తుల మనోభావాలు, ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాల్ని దృష్టిలో ఉంచుకుని, వాటిని కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం

2 లో..

వెలుతురు

## శబరిమలలో మహిళలకు ప్రవేశం

తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, త్వరలోనే కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ కోణంలోనే ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్లక్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్తాన బోర్డు వ్యతిరేకించింది. ఎప్పటినుంచో ఉన్న సంప్రదాయం ప్రకారం.. మహిళలకు మెనుస్ట్రువల్ సైకిల్ ఉండే పదేళ్ల వయసు నుంచి 50 ఏళ్ల వయసు మహిళల్ని ఆలయంలోకి అనుమతించబోమని తెలిపింది. ఈ నిర్ణయాన్ని 2018లో ప్రభుత్వం వ్యతిరేకించింది. అన్ని వయసుల వారికి ఆలయ ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం అందరు మహిళలు ఆలయంలోకి వెళ్లొచ్చని తెలిపింది. అయితే, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. పాత సంప్రదాయాల ప్రకారమే 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ అంశంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో చెప్పేందుకు తుది గడువు కావడంతో తాజా నిర్ణయాన్ని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ అంశంపై వచ్చే నెల 7 నుంచి సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఇంతకాలం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై నమోదైన కేసుల సంగతేంటని ప్రశ్నిస్తున్నాయి. ఈ నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

## అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

**హైదరాబాద్,మార్చి14 వెలుతురు:**
తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13న తెలంగాణ విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ కంటే ఎక్కువ.ఉష్ణోగ్రతలు పెరగడం , వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్ధవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ ,సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.


## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

## తెలంగాణలో గ్యాస్ కొరత లేదు



సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్దాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుందన్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

## ఆయిల్ పామ్‌కు ఉజ్వల భివష్యత్

నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ సాగుచేయాలన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మారాలని లేకపోతే రైతులకు నష్టం జరుగుతుందన్నారు . సిద్దిపేట జిల్లా నర్మేటట్టలో మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి తుమ్మల.. 'తెలంగాణకు సిద్దిపేట కేంద్రంగా ఉంటుంది అందుకే ఇక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలు పెట్టాం. ఇక్కడ రూ. 40 కోట్లతో రిఫైరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తాం. రైతులు పండించిన వేస్టేజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తాం. కేంద్రం వరి ధాన్యం కొనబోమని చెబుతోంది.రబీలో కూడా అత్యధికంగా మనమే వరి పండిస్తున్నాం. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో ఎక్కువ సాగు చేస్తున్నారు. నా వరి పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నా. ఇక్కడ ఉన్న బాలకృష్ణ దళిత రైతు ధైర్యంతో ఆయిల్ పామ్ సాగు చేసి లాభాలు పొందుతున్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి... సాగు కావాల్సిన అన్ని సబ్సిడీ ప్రభుత్వం మీకు ఇస్తుంది. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రూ. 12 వేలకు టన్ను ఉంటే... కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే ఇప్పుడు రూ.21 వేలకు టన్ను చేశాం. రైతులను కష్టాల నుంచి తప్పించాలన్న.. గ్రామాలు పచ్చగా ఉండాలన్నా హార్టికల్చర్ క్రాప్స్ వేయాలి. నేను నా సొంత పొలంలో వక్క సాగు చేస్తున్న... ఆయిల్ పామ్ సాగులో ఇంటర్ క్రాప్ పంటలకు కూడా సబ్సిడీ ఇస్తాం. 30 జిల్లాలో పామ్ ఆయిల్ ఎ÷-లాంటేషన్ జరుగుతుంది . రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని పంట పామ్ ఆయిల్ . తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలుస్తాం. వారికి కావాల్సిన స్టాల్స్ అన్ని పెడతాం' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ... మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ పామ్ ఆయిల్ తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నాం. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నా అని పొన్నం అన్నారు.

# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

**న్యూఢిల్లీ,మార్చి14 వెలుతురు:**
బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాల ను వ్యక్తపరిచారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడం లో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపార వేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్'ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ? గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని? సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన జనీబీసాబినీసా సంస్థ స్థాపకురాలు శ్రద్దా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

## కోల్‌కతాలో పరస్పర దాడులు

**- మంత్రి శశిపంజా ఇంటిపై బిజెపి దాడి**

**కోల్‌కతా,మార్చి14( వెలుతురు):**
పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణతో నగరం యుద్ధక్షేత్రాన్ని తలపించింది. రాష్ట్ర మహిళా మంత్రి శశి పంజా నివాసమే లక్ష్యంగా జరిగిన దాడి ఈ ఉద్రిక్తతలకు కేంద్రబిందువైంది. కోల్‌కతాలోని గిరీష్ పార్క్ సమీపంలో ఉన్న మంత్రి శశి పంజా నివాసంపై శనివారం మధ్యాహ్నం బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని టీఎంసీ ఆరోపించింది. ప్రధాని మోదీ ర్యాలీకి వెళ్తున్న క్రమంలో నినాదాలు చేస్తూ వచ్చిన కొందరు వ్యక్తులు ఒక్కసారిగా ఇంటిపైకి రాళ్లు, గాజు బాటిళ్లు విసిరారని, బాంబులతో కూడా దాడి చేశారని మంత్రి



స్వయంగా ఆరోపించారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన టీఎంసీ కార్యకర్తలపై బీజేపీ గూండాలు విరుచుకుపడ్డారని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘర్షణల్లో సుమారు 50 మందికి పైగా తృణమూల్ కార్యకర్తలు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానిక ఆసుపత్రులకు తరలించారు. పరిస్థితిని అదుపు చేసే క్రమంలో కొంతమంది పోలీసులకు కూడా గాయాలైనట్లు సమాచారం. ఈ ఘటనపై మంత్రి శశి పంజా తీవ్రంగా స్పందించారు. 'బీజేపీ కార్యకర్తలు కాదు, వారు హంతకులు. ముందస్తు ప్రణాళికతోనే రాళ్లు, బాంబులతో నా ఇంటిపై దాడి చేశారు. నన్ను కూడా లోపలికి తోసేయడం వల్ల తృటిలో ప్రాణాపాయం తప్పింది. బెంగాల్‌లో ఇలాంటి అరాచక సంస్కృతి గతంలో ఎన్నడూ లేదు' అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో గిరీష్ పార్క్ ప్రాంతంలో భీతావహ వాతావరణం నెలకొంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ప్రస్తుతం అక్కడ 144 సెక్షన్ తరహా ఆంక్షలు అమలులో ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌లో ఉన్న తరుణంలో జరిగిన ఈ హింసాత్మక ఘటనలు బెంగాల్ రాజకీయాల్లో మరింత వేడిని పెంచుతున్నాయి.

# బండి.... జగమొండి...

- 11 గంటల్లో 40 కి.మీలు నడిచేనండి
- మండుటెండను సైతం లెక్క చేయకుండా కొండగట్టుకు చేరిన బండి...
- మధ్యాహ్న భోజనం వద్ద ఒకసారి, తేనెటీగ దాడి సమీపంలో మరోసారి కొద్దిసేపు సేద దీరిన కేంద్ర మంత్రి
- సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేస్తూ నడిచిన కాషాయ శ్రేణులు
- దిగ్విజయంగా ముగిసిన "అంజన్న ఆశీర్వాద యాత్ర
- బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి అంజనేయస్వామికి మొక్కులు చెల్లించుకున్న బండి సంజయ్
- కరీంనగర్ నుండి కొండగట్టు దాకా.... కాషాయ శ్రేణుల సందడి
- దారి పొడవునా ఫ్లెక్సీలు, మంగళహారతులు, పూల వర్షంతో సంజయ్ కు స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు
- బైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రితోపాటు కౌన్సిలర్లంతా పాదయాత్రకు హాజరై సంజయ్ కి సంఘీభావం





**కరీంనగర్ వెలుతురు మార్చి 14:**
"అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ ప్రజాప్రతినిధులతో చేపట్టిన ఒకరోజు పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలో ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులందరితో కలిసి కొండగట్టు అంజన్న సన్నిధికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటానంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. 11 గంటల్లో ఏకబిగిన దాదాపు 40 కిలోమీటర్ల మేర నడిచి కొండగట్టుకు చేరుకున్నారు దాదాపు 40 డిగ్రీల మండుటెండను సైతం లెక్క చేయకుండా...మధ్యలో చిన్న అవాంతరాలు ఎదురైనా, తేనెటీగలు హంగామా సృష్టించినా అదరకుండా బెదరకుండా అన్నీ అధిగమిస్తూ అంజన్న ఆలయ సన్నిధికి చేరుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్, మేయర్ తో కలిసి అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

### యాత్ర ప్రారంభమైందిలా..

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిజీగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం సాయంత్రం 7.30 గంటలకు ఢిల్లీ నుండి బయలుదేరి అర్థ రాత్రి 1.30 గంటలకు కరీంనగర్ కు చేరుకున్నారు. మరుసటి ఉదయం 6 గంటలకే లేని రడీ అయ్యి 7 గంటలకే కరీంనగర్ మహాశక్తి ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుండే అంజన్న ఆశీర్వాద యాత్రను ప్రారంభిస్తున్న మీడియాతో మాట్లాడారు. అక్కడికి చేరుకున్న నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచులు 108 మంది, 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లతోపాటు వేలాది మంది కాషాయ శ్రేణులతో కలిసి కాలినడకన బయలుదేరారు.



### బూట్లు లేకుండా సాక్సులతోనే మండుటెండలో నడిచిన బండి

రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఆధ్యాత్మిక యాత్ర కావడంతో...బండి సంజయ్ పాదయాత్రలో బూట్లు వేసుకోలేదు. సన్నిహితులు ఎంత ఒత్తిడి చేసినా బూట్లు వేసుకునేందుకు ససేమిరా అన్నారు. కేవలం సాక్సులతోనే నడక ఆరంభించారు. మండుటెండలో తారు రోడ్డుపై చెప్పులు లేకుండా కొద్దిదూరం నడవాలంటేనే ఇబ్బందిగా ఉంటుంది. కానీ అవేవీ లేకుండా వట్టి సాక్సులతోనే ఏకంగా 40 కి.మీల మేరకు బండి సంజయ్ నడవడం అందరినీ విస్మయానికి గురి చేసింది.

### టెన్తు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా... ట్రాఫిక్ జాం కాకుండా యాత్ర

ఈరోజే టెన్త్ పరీక్షలు ప్రారంభం కావడం, 9.30 గంటలకే టెన్త్ పరీక్ష ఆరంభం కావడం... అదే సమయంలో బండి సంజయ్ చేపట్టిన పాదయాత్ర కరీంనగర్ జగిత్యాల హైవేపైకి రావడంతో ట్రాఫిక్ జాం అవుతుందనే ఆందోళన కన్పించింది. కానీ బండి సంజయ్ వేలాది మంది కాషాయ దండుతో హైవేకు ఒకవైపు మాత్రమే... క్రమశిక్షణతో అటు పాదయాత్ర రక్షక దళం, ఇటు పోలీసుల సాయంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాదయాత్రను కొనసాగించడం విశేషం. ఈ విషయంలో పోలీసులకు పూర్తిగా సహకరించాలని, ఏ ఒక్క విద్యార్థికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని పదేపదే బండి సంజయ్ కోరడం గమనార్హం. ఫలితంగా విద్యార్థులకు, వాహనదారులకు పెద్దగా ఇబ్బంది లేకుండా హైవేపై సాఫీగా పాదయాత్ర సాగింది.

### కోన్ రావుపేటలో తేనెటీగల కలకలం... లెక్క చేయని బండి సంజయ్

అసలే ఎండా కాలం... 40 డిగ్రీల దాకా ఎండ. మధ్యాహ్నం చెమటలు కక్కుతున్నా లెక్క చేయకుండా బండి సంజయ్ జోష్ తో నడవటం చూసి కాషాయ శ్రేణులంతా మేము సైతం అంటూ అడుగులో అడుగు వేసుకుంటూ కదం తొక్కారు. రామడుగు మండలం కోన్ రావుపేట వద్దకు రాగానే.. అక్కడ భారీ ఎత్తున జనం రావడం....భారీ ఎత్తున డీజే సౌండ్ తో కోలాహలం నెలకొనడం... ఆ జోష్ లో కొందరు కార్యకర్తలు డ్రోన్ ఎగరేయడం... అక్కడే చెట్టుపైనున్న తెనేతుట్టె కదిలి అందులోనుండి తేనెటీగలు బయటకు రావడంతో కాసేపు గందరగోళం నెలకొంది. తేనెటీగల దాడిలో ముగ్గురు కార్పొరేటర్లు, మరో ముగ్గురు కాషాయ శ్రేణులు గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స ఇప్పించారు. అయితే కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం తేనెటీగల దాడి చేయకుండా అప్రమత్తమయ్యారు. కాసేపు రోడ్డు పక్కనే ఉన్న బెంచిపై ఆగి సేదదీరారు. పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన అంబులెన్సులో ఉన్న డాక్టర్లు వచ్చి బండి సంజయ్ ను రోటీన్ హెల్త్ చెకప్ చేశారు. కొద్ది నిమిషాల తరువాత అంతా సద్దుమణగడంతో మళ్లీ బండి సంజయ్ తన పాదయాత్రను యాథావిథిగా కొనసాగించారు.

### గంగాధరలో లంచ్...సాయంత్రం తిరిగి యాత్ర ఆరంభం

రామడుగు మండలం కోన్ రావుపేట నుండి బయలుదేరిన పాదయాత్ర కురిక్యాల మీదుగా మధ్యాహ్నం 3.30 గంటలకు గంగాధర మండల కేంద్రానికి చేరుకున్నారు. అక్కడ స్థానిక వీఏఎస్ ఫంక్షన్



హాలులో బీజేపీ శ్రేణులందరికీ మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేశారు. బండి సంజయ్ సైతం అక్కడే ఓ కార్యకర్త ఇంట్లో మధ్యాహ్న భోజనం చేసి కాసేపు సేద దీరారు. సాయంత్రం 5.30 గంటలకు తిరిగి పాదయాత్రను ప్రారంభించిన బండి సంజయ్ వెంకటాయపల్లి, పూడూరు మీదుగా కొండగట్టుకు చేరుకున్నారు. సాయంత్రం 7 గంటలకు దొంగలమర్రి × రోడ్ వద్దకు చేరుకున్నారు.
దొంగల మర్రి నుండి రాత్రి 7.30 గంటల వరకు కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకుని "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను దిగ్విజయంగా ముగించనున్నారు. అనంతరం బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇచ్చిన మాట ప్రకారం ఆంజనేయస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.



## బండి సంజయ్ గారి అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న సంగప్ప

**కరీంనగర్ వెలుతురు మార్చి 14:**
"కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన "అంజన్న ఆశీర్వాద యాత్ర" లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప పాల్గొన్నారు. కరీంనగర్ పరిధిలోని మున్సిపల్ మరియు కార్పొరేషన్, సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిజెపి ప్రజాప్రతినిధులతో కలిసి బండి సంజయ్ గారు 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరుతో పాదయాత్ర నిర్వహించారు. కరీంనగర్ నుండి కొండగట్టు అంజన్న క్షేత్రం వరకు 40 కి.మీ. సాగిన ఈ యాత్రలో సుమారు 10,000 మందికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా యాత్ర సాగింది.

## భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

**న్యూఢిల్లీ,మార్చి14 వెలుతురు:**
భారత్ మరో విజయం సాధించింది. గల్ఫ్ నుంచి రెండు ఇంధన నౌకలను అత్యంత సురక్షితంగా దేశానికి చేరుకునేలా చేసింది. హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక్', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది. దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం. గృహవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యతపై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు.

## అంజన్న ఆశీర్వాద యాత్రలో అపశృతి
**- బండి సంజయ్ బృందంపై తేనెటీగల దాడి**

**కరీంనగర్,మార్చి14( వెలుతురు):**
కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' పాదయాత్రలో అనుకోని సంఘటన చోటుచేసుకుంది. రామడుగు మండలం కోనరావుపేట ప్రాంతంలో యాత్ర సాగుతుండగా డ్రోన్ కెమెరా ద్వారా ఫుటేజ్ తీసేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు. ఈక్రమంలో చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు డ్రోన్ తగిలింది. దీంతో ఒక్కసారిగా తేనెటీగలు పైకి లేచి దాడి చేశాయి. వెంటనే బండి సంజయ్, ఆయన సిబ్బంది అప్రమత్తమయ్యారు. తేనెటీగల దాడితో యాత్రలో పాల్గొన్న కార్యకర్తలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తేనెటీగల దాడిలో నలుగురు బీజేపీ కార్యకర్తలు గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం తిరిగి మొదలైంది. బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు సాగనుంది. మొత్తం 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగనుంది. సాయంత్రానికి కొండగట్టుకు బండి సంజయ్ పాదయాత్రగా చేరుకోనున్నారు.




# సంపాదకీయం..

## అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !





అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉచిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుం డబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మొహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరిలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది. మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

## మొజ్తబా ఆచూకీ చెబితే..10మిలియన్ డాలర్లు

### - రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా





**వాషింగ్టన్,మార్చి14( వెలుతురు):**
ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర్ జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

## ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం

### - షాపింగ్ మాల్స్ మూతతో పర్యాటకం బంద్

**దుబయ్,మార్చి14( వెలుతురు):**
దుబాయ్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల కలల నగరం. పెట్టుబడులకు, రక్షణకు, స్వేచ్ఛా జీవితానికి దుబాయ్ ప్రతీక. విమానయాన రంగానికి కీలక స్థానం. ఎప్పుడూ విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులతో కళకళలాడే నగరం. అలాంటి మహా నగరాన్ని ఇరాన్ యుద్ధం కళా విహీనంగా మార్చింది. పశ్చిమాసియాలో యుద్ధం దుబాయ్ నగరంపై తీవ్ర ప్రభావం చూపించింది .యుద్ధం నేపథ్యంలో దుబాయ్ నగరం బోసిపోయింది. చాలా ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, వాణిజ్య సంస్థలను మూసేశారు. రోడ్లపై జనసంచారం లేదు. నిత్యం పర్యాటకులతో కళకళలాడే బీచ్‌లు ఖాళీగా కనిపిస్తున్నాయి. బుర్జ్ అల్ అరబ్ సహా పలు ప్రముఖ హోటళ్లు క్షిపణి దాడులకు గురి కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. చాలా మంది దేశం విడిచి వెళ్లిపోయారు.విమాన సర్వీసులు భారీగా రద్దవ్వడంతో పర్యాటక రంగమూ కుదేలైంది. డిమాండ్ పెంచడానికి హోటళ్లు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నా స్పందన లేదు. సిటీ, స్టాండర్డ్ చార్టెర్డ్ తదితర అంతర్జాతీయ బ్యాంకులు తమ కార్యాలయాలను ఖాళీ చేశాయి. వీధుల్లో జనసంచారం కనిపించడం లేదు.

## మరింత దిగజారిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,మార్చి14( వెలుతురు):**
అంతర్జాతీయంగా అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు, రూపాయి విలువతో పాటు బంగారం, వెండి ధరలు కూడా మరింత కిందకు దిగివస్తున్నాయి. శనివారం కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే బంగారం, వెండి తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. శనివారం ఉదయం 10:10 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,59,660కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.1030 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,350 దగ్గర ఉంది . నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.950 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా శనివారం తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు రూ.4,900 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.75 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.8 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

## ఇల్లే ఆఫీసు.. నెట్టే ప్రపంచం

# రీ-డిఫైనింగ్ వర్క్ కల్చర్

*కరోనా మహమ్మారి రాకతో ప్రపంచం ఒక్కసారిగా స్తంభించిపోయింది. కానీ, అదే సమయంలో మానవ మేధస్సు కొత్త పుంతలు తొక్కింది. ఆ విపత్తు మనకు నేర్పిన అతిపెద్ద పాఠం, మనం చేసే పని కి ఒక నిర్దిష్ట భౌతిక ప్రదేశం అవసరం లేదని. 2020కి ముందు ఇంటి నుండి పని (ఔశీతీఎ ఖీతీశీఎ ఎశీఎవ) అనేది కేవలం సాఫ్ట్‌వేర్ రంగంలోని కొందరికి మాత్రమే పరిమితమైన ఒక విలాసవంతమైన సౌకర్యం. కానీ నేడు, అది ఒక సామాజిక అవసరంగా, ఒక జీవన విధానంగా మారిపోయింది. ఈ మార్పు కేవలం తాత్కాలిక సర్దుబాటు మాత్రమేనా? లేక భవిష్యత్తు పని సంస్కృతికి పునాదా? అనే అంశంపై లోతైన విశ్లేషణ ఇది.*



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

2019 వరకు కార్పొరేట్ ప్రపంచంలో ఒక అలిఖిత నియమం ఉండేది. ఉద్యోగి ఉదయం తొమ్మిది గంటలకు కార్యాలయానికి వచ్చి, సాయంత్రం ఆరు గంటల వరకు సీటులో కూర్చుంటేనే అతను కష్టపడుతున్నట్లు లెక్క. మేనేజర్లు తమ కళ్లముందు ఉద్యోగులు ఉండాలని కోరుకునేవారు. కానీ 2020 మార్చిలో లాక్‌డౌన్ ప్రకటించినప్పుడు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది తమ బెడ్‌రూమ్‌లను, డైనింగ్ టేబుళ్లను ఆఫీసు డెస్క్‌లుగా మార్చుకోవాల్సి వచ్చింది మొదట్లో ఇది ఒక రెండు వారాల ముచ్చట అనుకున్నారు. కానీ నెలలు గడిచేకొద్దీ, ఉత్పాదకత తగ్గకపోగా, కొన్ని సందర్భాల్లో పెరగడం చూసి యాజమాన్యాలు ఆశ్చర్యపోయాయి. జూమ్ కాల్స్, మైక్రోసాఫ్ట్ టీమ్స్ సమావేశాలు నిత్యకృత్యమయ్యాయి. ఫార్మల్ షర్టులు వేసుకుని కింద పైజామాలతో మీటింగుల్లో పాల్గొనడం ఒక కొత్త సరదాగా మొదలై, చివరకు అదే సౌకర్యంగా స్థిరపడిపోయింది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఉద్యోగులకు కలిగిన ప్రధాన ప్రయోజనం సమయం . హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో ట్రాఫిక్‌లో గంటల తరబడి నలిగిపోవడం ఒక నరకం. సగటున ఒక ఉద్యోగి ప్రయాణానికి రోజుకు 3 నుండి 4 గంటలు వెచ్చిస్తారు. ఇప్పుడు ఆ సమయం ఆదా అవుతోంది. ఈ మిగిలిన సమయాన్ని వ్యాయామానికి, కుటుంబ సభ్యులతో గడపడానికి లేదా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఉపయోగిస్తున్నారు.రెండవది, ఆర్థిక ప్రయోజనం. పెట్రోల్ ఖర్చులు, బయట భోజనం, ఆఫీసు వేర్ కోసం చేసే ఖర్చులు గణనీయంగా తగ్గాయి. మధ్యతరగతి ఉద్యోగి నెలకు కనీసం ₹10,000 నుండి ₹15,000 వరకు ఆదా చేయగలుగుతున్నాడు. ముఖ్యంగా ఇతర నగరాల నుండి వచ్చి మెట్రో సిటీలలో భారీ అద్దెలు కట్టే వారు, తమ స్వగ్రామాలకు వెళ్లిపోవడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. తల్లిదండ్రుల సంరక్షణ, పిల్లల ఎదుగుదలను దగ్గరుండి చూడటం వంటి మానసిక సంతృప్తి ఏ జీతంతోనూ వెలకట్టలేనిది.కంపెనీలకు ఇది ఒక గొప్ప వ్యాపార అవకాశంగా మారింది. భారీ కార్యాలయాల అద్దెలు, విద్యుత్ బిల్లులు, క్యాంటీన్ నిర్వహణ, రవాణా సౌకర్యాలు వంటి ఓవర్ హెడ్ ఖర్చులు భారీగా తగ్గాయి. గూగుల్, ట్విట్టర్, ఫేస్‌బుక్ వంటి సంస్థలు తమ ఉద్యోగులకు శాశ్వత రిమోట్ పనిని ఆఫర్ చేయడం వెనుక ఉన్న రహస్యం ఇదే. మరో ముఖ్యమైన మార్పు టాలెంట్ అక్విజిషన్ . ఇప్పుడు ఒక కంపెనీకి ప్రతిభావంతుడైన ఉద్యోగి కావాలంటే అతను అదే నగరంలో ఉండాల్సిన అవసరం లేదు. అమెరికాలోని కంపెనీకి అమలాపురంలోని కుర్రాడు తన ఇంట్లో కూర్చుని పని చేయవచ్చు. భౌగోళిక సరిహద్దులు చెరిగిపోవడం వల్ల కంపెనీలకు ఉత్తమ ప్రతిభ అందుబాటులోకి వచ్చింది, ఉద్యోగులకు ప్రపంచ స్థాయి అవకాశాలు దక్కాయి.అయితే, ప్రతి నాణేనికి రెండు వైపులా ఉన్నట్లు, వర్క్ ఫ్రమ్ హోమ్‌లోనూ తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయి. వీటిలో మొదటిది పని వ్యక్తిగత జీవితం మధ్య



సమతుల్యత దెబ్బతినడం. ఆఫీసులో ఉంటే ఆరు గంటలకు లాగ్ అవుట్ అయ్యి ఇంటికి వెళ్లేవారు. కానీ ఇంట్లోనే ఆఫీసు ఉండటం వల్ల, మేనేజర్లు రాత్రి 10 గంటలకు కూడా కాల్స్ చేయడం, వీకెండ్స్‌లో కూడా పని అడగడం ఎక్కువైంది. ఎప్పుడూ పనిలోనే ఉన్నాం అనే భావన ఉద్యోగుల్లో మానసిక ఒత్తిడిని పెంచుతోంది.రెండవది, సామాజిక దూరం. మనిషి సంఘజీవి. ఆఫీసులో సహోద్యోగులతో కలిసి టీ తాగడం, లంచ్ బ్రేక్‌లో కబుర్లు చెప్పుకోవడం వల్ల కలిగే మానసిక ఉల్లాసం మిస్ అవుతోంది. ఒంటరిగా నివసించే యువతలో డిప్రెషన్, ఒంటరితనం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. అలాగే, చిన్న ఇళ్లలో ఉండేవారికి ప్రైవసీ లేకపోవడం, ఇంటర్నెట్ సమస్యలు, పవర్ కట్స్ వంటివి వృత్తిపరమైన అడ్డంకులుగా మారుతున్నాయి.కొత్తగా చేరిన ఉద్యోగులకు (ఖీతీవంష్ట్రవతీం) ఇది ఒక పెద్ద మైనస్. ఆఫీసు వాతావరణంలో సీనియర్లను చూసి నేర్చుకునే అవకాశం వారికి ఉండదు. టీమ్ స్పిరిట్, కంపెనీ కల్చర్ వంటివి కేవలం వీడియో కాల్స్ ద్వారా అర్థం చేసుకోవడం కష్టం.ఈ సమస్యలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం మెజారిటీ సంస్థలు హైబ్రిడ్ మోడల్ వైపు మొగ్గు చూపుతున్నాయి. వారానికి రెండు లేదా మూడు రోజులు ఆఫీసుకు రావడం, మిగిలిన రోజులు ఇంటి నుండి పని చేయడం. దీనివల్ల అటు సామాజిక సంబంధాలు దెబ్బతినవు, ఇటు ఇంటి సౌకర్యం కూడా లభిస్తుంది. భవిష్యత్తులో ఈ పద్ధతే ప్రమాణంగా మారబోతోంది. హైబ్రిడ్ పద్ధతి వల్ల కార్యాలయాలు వర్క్ స్టేషన్ల నుండి కొలాబరేషన్ హబ్స్ గా మారుతున్నాయి. అంటే, కేవలం కోడింగ్ లేదా ఫైళ్లు రాసుకోవడానికి కాకుండా, బ్రెయిన్ స్టార్మింగ్ సెషన్స్, టీమ్ మీటింగ్స్ మరియు సెలబ్రేషన్స్ కోసం మాత్రమే ఆఫీసును ఉపయోగిస్తున్నారు.వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రభావం కేవలం ఐటీ రంగంతో ఆగిపోలేదు. ఇది భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలో పెను మార్పులు తెచ్చింది. గతంలో అందరూ ఆఫీసులకు దగ్గరగా ఉండాలని కోరుకునేవారు. ఇప్పుడు నగర శివార్లలో, ప్రశాంతమైన వాతావరణంలో పెద్ద ఇళ్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. హోమ్ ఆఫీస్ రూమ్ అనేది ఇప్పుడు ప్రతి కొత్త అపార్ట్‌మెంట్ ప్లాన్‌లో ఒక భాగమైపోయింది.అలాగే, టైర్-2, టైర్-3 నగరాల ఆర్థిక వ్యవస్థ పుంజుకుంది. విశాఖపట్నం, వరంగల్, కోయంబత్తూర్ వంటి నగరాల్లో వినియోగం పెరిగింది. ఇది దేశంలోని సంపద కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, వికేంద్రీకరణ జరగడానికి దోహదపడింది.వర్క్ ఫ్రమ్ హోమ్ విజయం వెనుక ఉన్న అసలు హీరో టెక్నాలజీ. హై-స్పీడ్ ఇంటర్నెట్, క్లౌడ్ కంప్యూటింగ్, సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్లు లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. భవిష్యత్తులో మెటావర్స్ (వీమ్ఖుజవతీంవ) వంటి సాంకేతికతలు వస్తే, మనం ఇంట్లో కూర్చుని కూడా ఆఫీసులో ఉన్నట్లే వర్చువల్ రియాలిటీ ద్వారా సహోద్యోగులను కలవవచ్చు.అయితే, సైబర్ సెక్యూరిటీ అనేది ఒక పెద్ద సవాలుగా మిగిలిపోయింది. ఆఫీసు డేటాను ఇంట్లో భద్రంగా ఉంచడం, హ్యాకింగ్ బారిన పడకుండా చూడటం కంపెనీలకు తలనొప్పిగా మారింది. దీని కోసం సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది కేవలం ఒక అలవాటు కాదు, అదొక సామాజిక పరిణామం. ఇది మనకు పని కంటే ప్రాణం ముఖ్యం అని, ఉత్పాదకత కంటే మానసిక ఆరోగ్యం ముఖ్యం అని గుర్తుచేసింది. అయితే, ఈ పద్ధతిలో విజయం సాధించాలంటే ఉద్యోగులకు స్వీయ క్రమశిక్షణ, కంపెనీలకు ఉద్యోగుల పట్ల నమ్మకం ఉండాలి.ప్రపంచం మారుతోంది. పని చేసే విధానం మారుతోంది. పాతకాలపు చెక్-ఇన్, చెక్-అవుట్ సంస్కృతి కాలగర్భంలో కలిసిపోతోంది. ఫలితాల ఆధారిత పనితీరు (=వంబశ్రీం-శీతీఅవత్‌వఎ ఔశీతీఎ) మాత్రమే భవిష్యత్తులో నిలబడుతుంది. మనం ఈ మార్పును ఆహ్వానిస్తూనే, దానివల్ల కలిగే మానసిక ఒత్తిళ్లను అధిగమించే మార్గాలను వెతుక్కోవాలి. అప్పుడే ఈ న్యూ నార్మల్ మన జీవితాల్లో నిజమైన వెలుగును నింపుతుంది.చివరగా, ఆఫీసు అనేది ఒక ప్రదేశం కాదు, అదొక లక్ష్యం. ఆ లక్ష్యం నెరవేరినంత కాలం, మనం ఎక్కడ నుండి పని చేస్తున్నామనేది అప్రస్తుతం.

## మూసీ సుందరీకరణ కోసం వేల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి మాత్రం ఫీజులు ఇవ్వడం లేదు

**- ఫీజులు చెల్లించలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వానికి పట్టదా.**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 14:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మూసి సుందరీకరణ పేరుతో వేలకోట్లు ఖర్చు చేస్తా అంటున్నారు కానీ,విద్యార్థులు చదువుకోవడానికి మాత్రం ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వడానికి మనసోప్పడం లేదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కాలం చేసిన మహాత్మా గాంధీ విగ్రహం కట్టడానికి డబ్బులు ఉంటాయి కానీ బతికుండి ఫీజులు కట్టలేక చనిపోతున్న విద్యార్థులకు ఫీజు బకాయిలు ఇస్తానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండవా అని ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న.ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి 22 లక్షల మంది విద్యార్థుల ప్రయోజనం కంటే మూసి సుందరీకరణ, మహాత్మా గాంధీ విగ్రహం ముఖ్యమా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల గురించి పట్టించుకోకుండా మూసిని సుందరీకరణ చేస్తామనడం సిగ్గుగా ఉందని అన్నారు.

## జ్యోతిష్య వాస్తు బ్రహ్మ పురస్కారం అందుకోనున్న నవీన్ శర్మ

**నాగోల్ వెలుతురు మార్చి 14:**



నాగోల్ బండ్లగూడ కు చెందిన శనగల నవీన్ కుమార్ శర్మ నేడు జ్యోతిష్యవాస్తు బ్రహ్మ పురస్కారం అందుకోనున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో ఆయనకు పురస్కారం అందజేస్తామని ఎన్ ఎస్ ఆస్ట్రా సంస్థ నిర్వాహకులు తెలిపారు. అన్ని రంగాలలో నవీన్ శర్మ ప్రతిభశాలి గా ఉన్నాడని అందువల్ల ఆయన్ని ఎంపిక చేశామని తెలిపారు. పురస్కారానికి ఎంపికైన నవీన్ కుమార్ శర్మ 2009లో హిందూ పాడ్ వెబ్ సైట్ ను ప్రారంభించారు. దీని ద్వారా ఆయన ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మ ప్రచారం చేస్తున్నారు. 2011లో ఆయనకు న్యూ యార్క్ టైమ్స్ అవార్డు కూడా లభించింది. జ్యోతిష్యవాస్తు బ్రహ్మ పురస్కారానికి ఎంపికైన నవీన్ కుమార్ శర్మ మాట్లాడుతూ మా నాన్న స్వర్గీయ శనగల మురళి దర్ శర్మ మార్గదర్శకాలు ఈ ఘనత సాధించేందుకు దోహద పడ్డాయని పేర్కొన్నారు. భౌతికంగా ఆయన మా మధ్య లేకపోయినా ఆయన దీవెనలు ఈ పురస్కారం రూపంలో లభించాయని తెలిపారు. పురస్కారాన్ని మా ఉన్నతికి పాటు పడిన నాన్నకు అంకితం చేస్తున్నట్టు నవీన్ కుమార్ శర్మ వెల్లడించారు.

## పటిష్ట బందోబస్తు మధ్య ప్రశాంతంగా పరీక్షలు

**- జిల్లా పోలీసు అధికారి నరసింహ**



**సూర్యాపేట, వెలుతురు మార్చి 14:** పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా పోలీసు అధికారి నరసింహ పరిశీలించారు. పట్టణంలోని కాకతీయ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లు, పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్రాల పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నామని తెలిపారు. నిషేధాజ్ఞల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల సమీపంలో గుంపులుగా నిలబడరాదని, శబ్ద పరికరాలు వినియోగించరాదని సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రాలు, అంతర్జాల సేవా కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులను తరలించరాదని హెచ్చరించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ శాఖ అధికారి రామారావు, పట్టణ ఉపనిర్వాహకులు ఐలయ్య, శివతేజ, ట్రాఫిక్ ఉపనిర్వాహకుడు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## మునగనూరులో నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 14:**





ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల సర్కిల్ పరదిలోని మునగనూరులొ నూతన సబ్ రిజి స్ట్రేషన్ కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి గారు ప్రారంభించారు నూత న రిజిస్ట్రేషన్ కార్యాలయంతో మునగనూరు తొర్రూరు రాగన్నగూడ తుర్కయంజాల్ మన్నెగూడ చుట్టుపక్కల గ్రామాలప్రజలు రిజిస్ట్రేషన్ కోసం వనస్థలిపురం వెళ్ళల్సిన అవసరంఇకపై ఉండ దాని అన్నారు ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు సులభంగాఅందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలనుఏర్పాటు చేశామన్నారు ఈ ప్రాంత ప్రజలు ఇప్పటివ రకు రిజిస్ట్రేషన్ పనుల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సివచ్చేదని ఇప్పుడు ఈకార్యాలయం ప్రా రంభంతో సమయం మరియు ఖర్చు తగ్గిప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలి పారుప్ర భుత్వం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని ప్రజల అవస రాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు రిజి స్ట్రేషన్ కార్యాలయం ముంగనూరుకు రాకుండ అడ్డుకుండేందుకు కొందరు కుట్రలు చేసిన పట్టు పట్టి మీకోసం మునగనూరుకు తీసుకువచ్చానని ఎమ్మెల్యే గారు తెలిపారు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిపించాలని ఎక్కడ అవినీతి అనేది లేకుండా అధి కారులు పని చేయాలనీ ఎమ్మెల్యే గారు సూచించారు ఈకార్యక్రమంలో రాష్ట్రరోడ్డుడవలప్ మెం ట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి స్థానిక మాజీ ప్రజాప్రతి నిధులునాయకులు తదితరు లు పాల్గొన్నారు

# వ్యవసాయానికి ప్రారంభం ఉగాది పండుగనే

**- డా. నందిని సిధారెడ్డి**





**హైదరాబాద్ వెలుతురు మార్చి 14:** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు భాషా చైతన్య సమితి , జాతీయ తెలుగు సారస్వత పరిషత్, శ్రీమతి నక్క వెంకటమ్మ యాదవ్ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ ఫౌండేషన్, లక్ష సాధన ఫౌండేషన్, మహిళాభారతి, గోల్కొండ సాహితీ కళా సమితి, కుసుమ ధర్మన్న కళాపీఠం, పాలడుగు నాగయ్య కళాపీఠం, దర్పణం సాహిత్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షుడు బడే సాబ్ నిర్వహణలో 'పరాభవ నామ సంవత్సర ఉగాది శతాధిక కవి సమ్మేళనం మరియు అష్టావధానం జరిగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ సిధారెడ్డి, విశిష్ట అతిథులుగా తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సిధారెడ్డి మాట్లాడుతూ... ఉగాది అనేది వ్యవసాయానికి తొలిరోజని, భారత దేశంలో పంచాంగం చంద్రమానం, సౌరమానం అని రెండు రకాలుగా జరుపుకుంటారని, దక్షిణ భారతదేశంలో చంద్రమానాన్ని పాటిస్తామని తెలియజేశారు. ఉగాది అనేది మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఉందని, ఉగాది వరకు ప్రపంచంలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం శతాధిక కవులతో కవి సమ్మేళనం జరిగింది. అలాగే అవధాని మలుగ అంజయ్యచే అష్టావధానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభా సమన్వయకర్తగా డా. బి. జయ రాములు వ్యవహరించారు. ఉదయం జరిగిన ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా నక్క శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... తెలుగు ప్రజలకు మొదటి పండుగ ఉగాది పండుగనేనని తెలియజేశారు. పరాభవ నామ సంవత్సరం అంటే దేశంలో ఉన్న అన్యాయం, అధర్మం పరాభవం చెంది శాంతి నెలకొనడం అని అన్నారు. ఈ సభకు రామకృష్ణ చంద్రమౌళి సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుసుమ ధర్మన్న కళా పీఠం చైర్పర్సన్ రాధా కుసుమ, పాలడుగు సరోజినీ దేవి, కేసినేని రాంప్రసాద్, ఉపేంద్ర స్వామి, గజవల్లి సత్యనారాయణ, బైలూరి యోగేష్ ప్రభు, ప్రజ్ఞా రాజు, ప్రొఫెసర్ రాజారత్నం, పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్ రెడ్డి,చంద్ర ప్రకాష్ రెడ్డి, తిక్కయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# అన్నదాతలు కన్నెర్రచేస్తే ప్రభుత్వాలు కుప్పకూలడం తథ్యం?

**- మూల్యం చెల్లించుకుంటారా.. రైతన్నల మనసు గెలుచుకుంటారా!**

**- న్యాయం జరక్కపోతే ప్రత్యేక తెలంగాణ తరహాలో నిరవధిక ఉద్యమం చేస్తాం**

**- నభూతో నభవిష్యత్ అనే రీతిలో కరీంనగర్ గర్జన సదస్సు నిర్వహిస్తాం**

**- దీక్షాశిబిరం నుండి పోలాడి రామారావు**



**బషీర్ బాగ్ వెలుతురు 14 మార్చి :** ఎంతటి వారైనా ప్రభుత్వమైనా ఎంత మెజారిటీ ఉన్నను.. అన్నదాతలను విస్మరించినట్లయితే.. రైతన్నలచే కన్నీరు పెట్టించినట్లయితే ఆ ప్రభుత్వాలు కుప్పకూలడం ఖాయమని... ఇది చరిత్ర చెబుతున్న సత్యమని రైతు ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి హెచ్చరించారు. వచ్చేనెల అనగా ఏప్రిల్ 28వ తేదీన ఉద్యమాల గడ్డగా ప్రసిద్ధిగాంచిన కరీంనగర్ నగరంలో లక్ష నుండి లక్షన్నర మంది రైతన్నల సమక్షంలో మహా గర్జన సమరభేరి నిర్వహించడానికి సన్నాహాలు ఇప్పటికే మొదలుపెట్టినామని.. దాదాపు ఇటీవల గెలిచిన 200 మంది సర్పంచులతో కరీంనగర్ గర్జన సదస్సు సంబంధించి కీలక చర్చలు చేశామని... నూతన సర్పంచుల సలహాలు సూచనలను నివేదిక రూపంలో తయారు చేయడం జరిగిందని రామారావు వెల్లడించారు. వ్యవసాయదారులు ఎదుర్కొంటున్న సవాలక్ష సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి... నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ వరంగల్ హైవే మధ్యలో హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద శనివారం ఉదయం రైతు ప్రజా సంఘాల నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డి నిరవధిక నిరాహార దీక్షకు పూనుకోవడం జరిగిందని.. ఆయన దీక్షకు మద్దతుగా హుజురాబాద్ జమ్మికుంట కమలాపూర్ ఇల్లంతకుంట వావిలాల వీణవంక చల్లూరు భీమదేవరపల్లి ఎల్కతుర్తి సైదాపూర్ శంకరపట్నం మానకొండూర్ హసన్పర్తి తదితర ప్రాంతాల నుండి పార్టీలకు అతీతంగా అన్నదాతలు పెద్ద ఎత్తున దీక్ష శిబిరానికి తరలివచ్చి మద్దతు తెలిపారని రైతు ప్రజా సంఘాల సమాఖ్య సైతం సమ్మిరెడ్డి దీక్షకు మద్దతు తెలపడం జరుగుతున్నదని పోలాడి ప్రకటించారు. అంతకుముందు వరంగల్ రోడ్ బస్ డిపో కార్నర్ నుండి ఎడ్లబండి పై అన్నదాతల కేరింతల మధ్య ముచ్చ సమ్మిరెడ్డి పోలాడి రామారావు తో కలిసి అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన నిరాహార దీక్ష శిబిరానికి చేరుకొని తన దీక్షను ప్రారంభించారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన అనంతరం పోలాటి రామారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి తో కలిసి మాట్లాడుతూ అన్నదాతలు పండిస్తున్న పంటలపై ప్రస్తుతం అమలు జరుగుతున్న గిట్టుబాటు ధరలు అన్నదాతలకు ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేనే లేవని తెలిపారు. పండించిన పంటలకు రైతులే గిట్టుబాటు ధరలను నిర్ణయించుకునే అవకాశం కల్పించే విధంగా జాతీయస్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితులలో కూలీల కొరత తీవ్రంగా ఉందని.. ఖర్చులు విపరీతంగా పెరిగి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో వ్యవసాయ రంగానికి చేయూతనిచ్చేందుకు.. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు.. వ్యవసాయ రంగాన్ని చేయడంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా రామారావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు భీమా వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని.. ప్రతి రైతుకు నెలకు 6000 రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని.. రైతులు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు 20 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని.. వివిధ ఓసి కార్పొరేషన్లను నామమాత్రంగానే ప్రకటించిన పాలకులు వాటికి నిధులు మరియు పాలక మండళ్లను నేటికీ ఏర్పాటు చేయలేదని.. అందువల్ల ఈ రెండింటిని తక్షణమే సమకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన అగ్రకుల పేదల సంక్షేమం కోసం జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28వ తేదీన లక్షమంది అన్నదాతల సమక్షంలో కరీంనగర్ గడ్డపై రైతు గర్జన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు రావలసిందిగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరిని అన్ని జిల్లాల నుండి ఆహ్వానిస్తున్నామని... రాష్ట్రంలో ప్రతిపక్షమంటూ లేనేలేదని.. రైతు ప్రజా సంఘాల తరపున తామే ప్రతిపక్ష పాత్ర బాధ్యతను స్వీకరించి అన్ని వర్గాల ప్రజల సమస్యలపై నిరవధిక పోరాటాలకు శ్రీకారం చుట్టడం ద్వారా ప్రభుత్వంలో చలనం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని రామారావు ప్రకటించారు. ముఖ్యంగా వ్యవసాయదారులకు.. కౌలు రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరారు. రైతు భరోసా నిధులను విడుదల చేయడంలో ప్రభుత్వం ఎందుకు విపరీతమైన జాప్యం చేస్తున్నదో అన్నదాతలకు సంజాయిషి ఇచ్చుకోవాలని అరటి బ్యాండ్ చేశారు. రైతు భరోసా నిధుల కోసం సమీకరించిన 9 వేల కోట్ల రూపాయల నుండి 4 వేల కోట్ల రూపాయలను కమిషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేయడం ద్వారా ఈ ప్రభుత్వం అన్నదాతల పొట్ట కొట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట పెట్టుబడి సహాయం కోసం ఇవ్వవలసిన రైతు భరోసా నిధులు ఇప్పటికీనీ విడుదల విడుదల చేయలేదని.. మరో 15 రోజులలో పంటలు కోతకు వచ్చే తరుణం ఆసన్నమైందని.. ఇలాంటి పరిస్థితులలో ఇంకెప్పుడు రైతు భరోసా నిధులు మంజూరు చేస్తారో తెలియక అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారని రామారావు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే 16వ తేదీలోగా రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో రైతులు కూలీలు యువత మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని.. పంటలకు సాగునీరు లేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రాజెక్టు నుండి ఏ విధంగా నీళ్లు తీసుకువచ్చి ఏ విధంగా ఇబ్బందులు తొలగించవచ్చునో... వాటర్ మేనేజ్మెంట్ ఎలా చేయవచ్చునో అనే మినిమం పరిజ్ఞానం కూడా తెలంగాణ రాష్ట్ర పాలకులకు లేకపోవడం దారుణం అన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో అక్కడ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాటర్ మేనేజ్మెంట్ చేయడంలో దిట్ట అనిపించుకుంటున్నారని.. అక్కడి పనితీరును మన పాలకులు చూసి నేర్చుకోవాలని.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర అధికారులను ఆంధ్రకు పంపించి ఈ విషయంలో స్టడీ చేయించాలని పోలాడి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి, బీసీ గౌడ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెన్షన్ సంఘాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్,రైతు మిత్ర ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి.. ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి మహేందర్ రెడ్డి ,రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, ఓసి జేఏసీ రాష్ట్ర మహిళా కన్వీనర్, కంకణాల సరోజన,సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి , రెడ్డి సంపత్ రెడ్డి, కళకుంట్ల సత్యనారాయణ రావు, ఉమ్మెంతుల శ్యాం సుందర్ రెడ్డి, రవీందర్ రావు, మనోహర్ శర్మ, రమణా రెడ్డి , పోతారం భాస్కర్, వ్వెంకటేశన్ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి,యెన్నం కిషన్ రెడ్డి, అయిలేని మల్లిఖార్జున రెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, జగిత్యాల ఆర్యవైశ్య సంఘాల జేఏసీ చైర్మన్ ఐత నాగరాజు., ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న.ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు కుమారస్వామి.. వివిధ జిల్లాల వికాస మరియు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ దీక్ష శిబిరానికి హాజరై తమ మద్దతును ప్రకటించినట్లు రామారావు వెల్లడించారు.

## తెలంగాణ ఉద్యోగులకు 42% పిట్మెంట్ ను ఇచ్చి రెండవ పి.ఆర్.సి. (PRC)ని వెంటనే అమలు చేయాలి



**బషీర్బాగ్ వెలుతురు 14 మార్చి :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించాం టిజివోస్, భవన్, నాంపల్లి, హైదరాబాద్ నందు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస రావు గారి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బి. శ్యామ్ సమావేశాన్ని ప్రారంభించగా ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ కార్యవర్గం, తెలంగాణ (33) జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు మరియు సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (76) శాఖల ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు మరియు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు. పలు ముఖ్యమైన విషయాలపై విస్తృతమైన చర్చ అనంతరం ఈ క్రింది తీర్మానాలను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న పి.ఆర్.సి. రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు 42% పిట్మెంట్ ను ఇచ్చి తెలంగాణ రెండవ పి.ఆర్.సి. (PRC)ని వెంటనే అమలు చేయాలని తీర్మానించాము పెండింగ్ బిల్స్ నెలకు రూ. 700 కోట్ల నుండి 1500 కోట్ల కు పెంచాలి, పెన్షనర్స్ బాకయిలు ఏక మొత్తంగా ఒకే సారి చెల్లించాలి ప్రభుత్వం ప్రకటించిన మేరకు; ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (EHS`Employees Health Scheme) విధి విధానాలను ను వెంటనే అమలు చేయాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు : సెంట్రల్ అసోసియేషన్ సభ్యులు ఉపేందర్ రెడ్డి, సహదేవ్, మరియు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ యాదవ్, గండూరు వెంకట్, డాక్టర్ కె రామారావు, సమర్ సేన్, వరప్రసాద్, విటల్, కాలే చరణ్, మొగులప్ప, వైద్యనాథ్, విజయ్ కుమార్, రఫీ, యాదయ్య, శ్రీనేష్, వేలాద్రి, పాండు నాయక్, ఆనంద్, మహేష్, రమేష్, జీవన్, కురుమూర్తి, జయశ్రీ, కార్నె లియస్, సాయి రెడ్డి మహమ్మద్ రఫీ, ఖాదర్, నిరంజన్, జగన్మోహన్రావు, నరహరి, రామకృష్ణ గౌడ్, దీపా రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, శిరీష, సుజాత, కోటాజి, శ్రీనివాస్ మూర్తి, సురేష్, యాదగిరి, మొయినుద్దీన్, కోల రాజేష్, కిరణ్, నవీన్ జ్యోతి, మరియు వివిధ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## మంచాల గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు

**మంచాల వెలుతురు మార్చి 14:**





మంచాల మండలం మంచాల గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల కు శుక్రవారం రాత్రి మంచాల గ్రామం స్థానిక మజీద్ లో గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు జరిగింది ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పందు గుల లింగంగౌడ్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి వార్డు సభ్యులు గ్యార జంగయ్య గడ్డంపారిజాత,సాయిలు మరియు నీళ్ల కృష్ణ.ముదిరాజ్ దూసరి కుమార్ గ్యార జగన్ ఏరు కొండ రాములు గడ్డం బాబయ్యా ఎలామోని యాదయ్య ముదిరాజ్ ఆవ రమేష్ ఏర్పుల నరసింహా చె రుకు నరసింహ గడ్డం మహేష్ ఏ ర్పుల అశోక్ ఏర్పుల అంజయ్య ఏర్పు ల విజయ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యువ నాయకులు శరత్ ఆనం ద్ ముస్లిం సోదరులుతదితరులు పాల్గొన్నారు

https://epaper.velthuru.com

నల్గొండ

# వెలుతురు

## ప్రశాంత వాతావరణంలో మొదటిరోజు 10వ తరగతి పరీక్ష

**గుండాల మార్చి 14.(వెలుతురు):**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం లో పదవ తరగతి పరీక్ష సెంటలో 252 మంది విద్యార్థులు 142 అమ్మాయిలు 110 అబ్బాయిలు హాజరు కావలసి ఉండగా 251 విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు. ఒక అమ్మాయి గైర్హాజరు మండలంలో ఉన్న పెద్దపరిశాల వస్తా కొండూరు సీతారాంపురం వెల్మజాల సుద్దాల గుండాల అనంతారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారని మండల విద్యాధికారి మన్నే అగ్గి రాములు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఉన్నందున మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పరీక్ష నిర్వహించే ప్రదేశంలో లౌడ్ స్పీకర్లు మీటింగులు డప్పు వాయిద్యాలు డిజె సౌండ్ నిషేధం జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో తెరవకూడదని తెలిపారు. తమ హాల్ టికెట్ తీసుకొని 8 గంటల వరకు పరీక్షలు నిర్వహించే ప్రదేశంలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు చీఫ్ సూపర్డెంట్ వెంకటేశం, డిపార్టెంటల్ ఆఫీసర్ వెంకటాద్రి ,ఆధ్వర్యంలో పరీక్ష ప్రశాంతంగా మొదటి రోజు ముగిసినది.

## 108 వెంకన్న కొడుకు వివాహానికి హాజరైన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన మాలమహానాడు నేతలు**

**- పిల్లి సుధాకర్, మన్నే బాబురావు**



**కేసముద్రం వెలుతురు మార్చి 14:**

ఇనుగుర్తి మండల కేంద్రంలోని పుప్పాల పద్మా – వెంకన్న (108 వెంకన్న) కుమారుడి రమ్య – రాకేష్ ల వివాహ వేడుక శనివారం అత్యంత అట్టహాసంగా, వైభవంగా జరిగింది. ఈ శు భకార్యానికి మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ చిలువేరు, మాలమహానాడు జాతీయ కార్యదర్శి మన్నే బాబురావు, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ముఖ్య అతిథులు గా పాల్గొని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, పిల్లా పాపలతో భవిష్యత్ ని ఆనందంగా గడపాలని నూతన వధూవరులను ఆశీర్వధించారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద బాబురావు, జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ హాజరై వారితో పాటు అద్దంకి యువసేన గార ఉపేందర్, మానుకోట జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్, పప్పుల వెంకన్న (టీచర్), పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎనమాల రాకేష్, కారం ప్రశాంత్, అనపర్తి నాగేష్ , గా×జ ఉప్పలయ్య, ొాచీవీ కవిత, పలుస రాకేష్ గౌడ్ తదితరులు హాజరై వివాహ వేడుకలో పాలుపంచుకున్నారు. స్థానిక ప్రముఖులు, వివిధ సంఘాల నేతలు మరియు గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుక ఇనుగుర్తి మండల హెడ్క్వార్టర్స్‌లో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన అతిథులందరినీ 108 వెంకన్న కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు..

## నర్సరీ పనులను పర్యవేక్షించిన మండల అధికారి ఎండి రావూఫ్ అలీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 14:**

గ్రామం ఇంద్ర పాలనగరం 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నర్సరీపనులను పర్యవేక్షించిన మండల పర్యవేక్షణ అధికారి ఎండీ రావూఫ్ అలీ ,గర్ధాస్ విక్రమ్ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రసూల్ , ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, ఎండీ అమినోదిన్ ,గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్ కాలనీలో దారి సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ శ్రీ మెంట రమణ నగేష్



**మోత్కూర్, మార్చి 14,(వెలుతురు న్యూస్ ):**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సాయినగర్ కాలనీలో సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల సమస్యపై స్థానిక కౌన్సిలర్ శ్రీ మెంట రమణ నగేష్ గారు వెంటనే స్పందించారు. కొంతకాలంగా కాలనీలో దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన తక్షణమే చర్యలు తీసుకున్నారు. డోజర్‌ను తీసుకువచ్చి కాలనీలో పేరుకుపోయిన చెట్లు, చెత్తను తొలగించి ప్రజలకు వెళ్లేందుకు దారిని సర్దుబాటు చేయించారు. అదేవిధంగా కొద్ది రోజులుగా పేరుకుపోయిన చెత్తను తొలగించి, మోరీలను కూడా శుభ్రం చేయించడం జరిగింది. దీంతో కాలనీవాసులు కౌన్సిలర్ శ్రీ మెంట రమణ నగేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మార్చి 28న జరిగే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సమన్వయ సమావేశం

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 14:**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనలమేరకు రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్‌లో ఈనెల మార్చి శనివారం రోజున తేది 28-03-2026 న నిర్వహించబడనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సమన్వయ సమావేశం విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన తీసుకోవలసిన చర్యలు వివిధ శాఖల మధ్య సమన్వయం పెండింగ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించే విధానాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తులు సూచించారు. ఈ లోక్ అదాలో అత్యధిక కేసులు పరిష్కారానికి న్యాయవాదులు పోలీసు యంత్రాంగం పూర్తి సహకారం అందజేయాలని పోలీసు వారు ముందస్తుగా లోక్ అదాలత్ నోటీసులను రాజీకి ఆమోదయోగ్యమగు కేసులలోని కక్షిదారులకు అందజేయాలని రామన్నపేట కోర్టు పరిధి లోని ప్రతి మారుమూల గ్రామములోని ప్రజలకు ఈ లోక్ అదాలకు నిర్వహణ సమాచారం అందజేసేటట్లుగా విస్తృత ప్రచారం చేయాలని తెలిపి కోర్టు ప్రాంగణంలో ప్రతిరోజు సిట్టింగ్స్ జాతీయ లోక్ అదాలత్ వరకు నిర్వహించబడుతాయని ఈ



అవకాశం కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా తగిన ప్రచారం చేయాలని పోలీసు వారికి సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలోయాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి వి. మాధవి లత,మండల న్యాయ సేవా సమితి, రామన్నపేట చైర్‌పర్సన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష,రెండవ తరగతి మేజిస్ట్రేట్ కోర్టు రామన్నపేట న్యాయమూర్తి డి.సత్తయ్య మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏ పి పి నిజాముద్దీన్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్.శ్రవణ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఏ.మజీద్,బార్ సభ్యులు,అలాగే ప్యానల్ అడ్వకేట్లు ఎం. వెంకట్ రెడ్డి,బి.డేవిడ్ పోలీస్ విభాగం నుంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామన్నపేట ఎన్. వెంకటేశ్వర్లు,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోత్కూర్ సి. వెంకటేశ్వర్లు,వలిగొండ సబ్ ఇన్‌స్పెక్టర్ వి.యుగేందర్, అడ్డగూడూరు సబ్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట్ రెడ్డి, రామన్నపేట ఏఎస్ఐ సురేందర్,మరియుఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామన్నపేట శివకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో పట్టణాభివృద్ధి

**- మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న.**





**మోత్కూర్, మార్చి 14,(వెలుతురు న్యూస్ ):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న లు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 10,12 వ వార్డ్ ల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఆ వార్డులలో ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో కాలని వాసులు,అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ స్వప్న,వైస్ చైర్మన్ వెంకన్న లు స్థానిక కౌన్సిలర్లు నల్ల మధు, మెంట రమణ నగేష్ తో కలిసి ఆయా వార్డులకు సంబంధించిన కార్యాలయాలను ప్రారంభించారు. వార్డులోని పలు సమస్యల పై చర్చించి పారిశుద్ధ్య, నీటి సమస్య, దోమల బెడద,నూతన మోరీల ఏర్పాటు విషయం,సీసీ రోడ్డుల నిర్మాణం, విధి లైట్ల ఏర్పాటు, కోతులను నివారించడానికి చేసే విధానం పై వార్డు ప్రజల కు వివరించారు. అదే విధంగా పెండింగ్ ఫైల్స్ విషయం, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్డు భద్రత కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 2,5,11 వ వార్డ్ కౌన్సిలర్లు కూర్మిళ్ల ప్రమీల రాములు,మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి, కారుపోతుల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ సతీష్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ , మున్సిపల్ ,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సరఫరా పై ఆందోళన అవసరం లేదు

**-ఆర్.డీ.ఓ.కృష్ణారెడ్డి**

**మోత్కూర్, మార్చి 14,(వెలుతురు న్యూస్ ):**



జిల్లాలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని, ప్రజలు, వినియోగదారులు ఆందోళన చెందవద్దని,ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్యాస్ సరఫరా జరుగుతుందని భువనగిరి ఆర్. డి. ఓ. కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్.డీ.ఓ. కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 20 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయని,అన్ని ఏజెన్సీలలో గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ఎలాంటి కొరత లేదన్నారు. వినియోగదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఇప్పటికే జిల్లా లో ఎస్పీ,కలెక్టర్, సివిల్ సప్లై,ఎన్ఫోర్స్ మెంట్ శాఖల తో సమావేశం జరిగిందని, డొమెస్టిక్ సిలిండర్ల కొరత ఎక్కడ కూడా లేదన్నారు. మోత్కూర్ లో నిన్న 686 గ్యాస్ బుకింగ్ కాగా అన్ని పంపిణీ చేశారని, ఈ రోజు 524 బుకింగ్ కాగా ఇప్పటికే ఆయా గ్రామాలకు ఆటోలలో సిలిండర్లు తరలించినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు,గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధితో గ్యాస్ బుకింగ్ చేస్తున్నట్లు, వినియోగదారులు తప్పనిసరిగా బుకింగ్ చేస్తేనే గ్యాస్ ఇస్తారని, బుకింగ్ లేకుండా క్యూ లైన్ లో ఉంటే గ్యాస్ ఇవ్వరన్నారు. డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపారులు అక్కడక్కడా వినియోస్తున్నారని ,ఎన్ఫోర్స్ మెంట్,రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల ఆధ్వర్యంలో తనిఖీ లు నిర్వహించి డొమెస్టిక్ సిలిండర్ లు దుర్వినియోగ పరిస్తే సదరు వ్యక్తుల పై పోలీసు కేసులు నమోదు చేస్తామని ఆర్ డి ఓ హెచ్చరించారు.

## మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- నల్గొండ సెట్విన్ కేంద్రంలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ...**

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 14:**



మహిళల ఆర్థికాభివృద్ధి మరియు సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మైనార్టీ మహిళలకు రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి తో కలిసి ఆయన సర్టిఫికెట్లు మరియు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా తగిన ప్రోత్సాహం అందిస్తూ ప్రతి మహిళా లబ్ధి పొందేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండలోని సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని వసతులు కల్పించి నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణ కార్యక్రమాలను విస్తరిస్తామని చెప్పారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ , సెట్విన్ ఎం.డి. ఉపేందర్ రెడ్డి , శిక్షణ సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## జహీరాబాద్‌లో గ్యాస్ సరఫరాపై స్పష్టత ఇచ్చిన బీజేపీ నేతలు

**- పుకార్లను నమ్మొద్దని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ విజ్ఞప్తి**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 14:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో గ్యాస్ కొరత ఉందనే వార్తలు పూర్తిగా అసత్యమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ తెలిపారు. ఇటీవల పట్టణంలో గ్యాస్ కొరతపై కొన్ని పుకార్లు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఆయన బీజేపీ నాయకులతో కలిసి స్థానిక గ్యాస్ గోదాంను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ సరఫరా పరిస్థితిని గోదాం అధికారులతో మాట్లాడి తెలుసుకున్న పూల సంతోష్, పట్టణంలో గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా భయపడాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియాలో లేదా ఇతర మార్గాల్లో వ్యాప్తి చెందుతున్న పుకార్లను నమ్మకూడదని ఆయన కోరారు. ప్రజలకు అవసరమైన గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతుందని, ఎటువంటి కొరత లేదని ఆయన తెలిపారు. అవసరమైతే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధీర్ భండారి, బీజేపీ కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రవణ్, బీజేపీ నాయకులు రాయిపల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**- వివరాలు వెల్లడించిన జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ ఏం. కాశీనాథ్...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 14:**

బీదర్ జిల్లా చిద్గుప్ప తాలూకా కర్కనెల్లి గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ ఏం. కాశీ నాథ్ తెలిపిన వివరాల ప్రకారం కర్కనెల్లి గ్రామానికి చెందిన చంద్రప్ప తండ్రి రామచంద్రప్ప (45), బుడగ జంగం కులానికి చెందిన వ్యక్తి శనివారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం ఖాా39 ఎ 4496 పై స్వగ్రామం నుండి జహీరాబాద్‌కు వస్తుండగా మార్గమధ్యంలోని మల్చెల్మా తాండా శివారులో ప్రమాదానికి గురయ్యాడు. అతివేగంగా, అజాగ్రత్తగా బైక్ నడుపుతూ వాహనంపై అదుపు కోల్పోవడంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో రామచంద్రప్పకు తీవ్ర రక్తగాయాలు కావడంతో అక్కడికక్కడే అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో విధుల్లో ఉన్న వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు (బ్రాట్ డెడ్) ప్రకటించారు. ఈ ఘటనపై మృతుని భార్య సంకోలే జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.

## పిల్లిగుండ్లలో రూ.20 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**- టంగుటూరులో హెల్త్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**







**శంకర్ పల్లి, వెలుతురు మార్చి 14 :**

శంకర్‌పల్లి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. శంకర్‌పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం టంగుటూరు గ్రామంలో “99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి హెల్త్ క్యాంపులు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వాసికి దక్కిన అరుదైన గౌరవం

**- పీహెచ్.డి డిగ్రీ పొందిన డా. వంగాల నవ్య**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 14:**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శరణ్య గ్రీన్ హోమ్స్‌కు చెందిన డా. వంగాల నవ్యకు పీహెచ్.డి డిగ్రీ ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో “మిర్చి (కాప్సికం అనుమ్ ఎల్.) లో న్యూట్రియెంట్–డోప్డ్ కార్బన్ నానోడాట్స్ ద్వారా విత్తన నాణ్యత మెరుగుదల సాంకేతికత ప్రమాణీకరణ” అనే అంశంపై నిర్వహించిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డి) డిగ్రీని ప్రదానం చేసింది. ఈ పరిశోధనను వ్యవసాయ కళాశాల, జగిత్యాల లోని ప్లాంట్ సైన్సెస్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ & హెడ్ డా. పట్టా సుజాత గారి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన డా. నవ్య అండర్ గ్రాడ్యుయేషన్‌లో మెరిట్ స్కాలర్‌షిప్, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో మెరిట్ అవార్డు, అలాగే పీహెచ్.డి చదువుతున్న సమయంలో యంగ్ రీసెర్చర్ అవార్డు అందుకున్నారు. అదనంగా ఇండోజర్మన్ బైలాటరల్ సీడ్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్ ప్రోగ్రామ్ కింద జర్మనీ, నెదర్లాండ్స్ దేశాలకు స్టూడెంట్ ఎక్స్‌పోజర్ విజిట్ చేసే అవకాశం కూడా పొందారు. డా. నవ్య సాధించిన ఈ ఘనత పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## రైతులు సహజ వ్యవసాయ పద్ధతులవైపు మళ్లాలి





**శంకర్పల్లి, వెలుతురు మార్చి 14:**

ఆధునిక వ్యవసాయ పద్దతుల వల్ల నేల నాణ్యత తగ్గిపోతున్న నేపథ్యంలో రైతులు సహజ వ్యవసాయ పద్ధతులవైపు మళ్లాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో గల సుబిషీ ఫార్మ్స్ లో వాణిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సేంద్రీయ వ్యవసాయం– దేశీయ విత్తనాల ప్రోత్సాహం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుబిషి ఫార్మ్స్ లో ఇప్పటికే ఉన్న అరటి, బొప్పాయి, మునగ, కరివేపాకు మొక్కల మధ్య దేశీయ కూరగాయల విత్తనాలు అంతర పంటలుగా నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్రెడ్డి ముఖ్య అతిథిగా, కొండా లక్ష్మన్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం. డా.డి రాజారెడ్డి వైస్ ఛాన్సలర్, నరసింహారెడ్డి తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్, డి ప్రకాశిరెడ్డి తెలంగాణ మాజీ అడ్వకేట్ జనరల్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ దేశీయ విత్తనాలు రైతులకు తక్కువ ఖర్చుతో మంచి దిగుబడి ఇవ్వడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమాజానికి అందిస్తాయని తెలిపారు. ఈ సాంప్రదాయ విత్తనాలను సంరక్షించి సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. డా రాజారెడ్డి మాట్లాడుతూ ఉద్యాన పంటల అభివృద్ధికి విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ సహకరించేందుకు సిద్దంగా ఉందని తెలంగాణాలో ఉద్యాన పంటలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు సాధ్యమైనంత వరకు సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిధర ఎఫ్పీఓ డైరెక్టర్లు ఎల్ రంజిత్ కుమార్రెడ్డి, నల్లూ అశోక్డి, ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నిఖిల్, సైదయ్య, బాబు, సీనియర్ సాయిల్ సైంటిస్ట్ అరిఫఖాన్, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరంకు యచెందిన రాజేశ్వర్రెడ్డి, పింగ్లీ సంధ్యారెడ్డి, సర్గా అగ్రో ఫార్మ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తండి

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన తపస్ రంగారెడ్డి బృందం**



**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 14:**

ఇబ్రహీంపట్నం మండలం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ టి పియూఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రంలోని అందరూ ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వడంలో భాగంగా ఈరోజు తపస్ రంగారెడ్డి జిల్లాశాఖ తరపున ఇబ్రహీంపట్నం మరియు కల్వకుర్తి ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి మరియు కసిరెడ్డి నారాయణ రెడ్డి గార్లను కలిసి వినతిపత్రం అందజేశారు జరిగింది. దీనిలో భాగంగా పెండింగ్ లో ఉన్న డిఏ ల గురించి పిఆర్సిఅమలు గురించి పెండింగ్ బిల్లుల విడుదల మరియు సీపీఎస్ ను తొలగించి ఓ పి ఎస్ వర్తించేలా రానున్న అసెంబ్లీ సమా వేశాల్లో చర్చించాలని గౌరవ శాసనసభ్యులకు మనవి చేయడం జరిగింది దీనికి వారు సానుకూ లంగా స్పందించి అవకాశం ఉంటే ఖచ్చితంగా అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలను ప్రస్తావిస్తా మని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో తపస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు పూజరి రమేశ రాష్ట్రభాద్యులు మహేష్ కుమార్ జిల్లా భాద్యులు కాలే శ్రీశైలం కరుణాకర్ రెడ్డి సరూర్ నగర్ మండల అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ కడ్తాల్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ తలకొండ పల్లి ప్రధాన కార్యదర్శి చుక్క శ్రీనివాస్ గౌడ్ మరియు కందుకూరు మండల భాద్యులు సంజీవ రెడ్డి గార్లు పాల్గొన్నారు

## సంస్థాన్ నారాయణపురంలో ఎండి రహీంషరీఫ్ ఆధ్వర్యంలో రంజాన్ మాసంఇఫ్తార్ విందు ఏర్పాటు

**- మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం ఇఫ్తార్ విందు ఏర్పాటు హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ కలిసిమెలిసి ఉండాలి**

**- నారాయణపురం గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్**





**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చి 14:**

సంస్థాన్ నారాయణపురం మండలం రంజాన్ మాసం సందర్భంగా మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీంషరీఫ్ ఆధ్వర్యంలో. శుక్రవారంరాత్రి ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సంస్థాన్ నారాయణపురం గ్రామసర్పంచ్ ఉప్పల విజయ ల క్ష్మి లింగస్వామి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ సంస్థాన్ నారాయణపురం మండలం పోలీస్ స్టేషన్ ఎస్సై జగన్ మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసా న్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ ఈసందర్భంగా నారాయణపురం గ్రామ స ర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ కలిసి మాట్లాడు తూ రంజాన్ మాసం ఉపవాస దీక్షల సందర్భంగా ముస్లింసోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవా సం ఉంటూ మతసామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ ఇఫ్తార్ విం దులు ఏర్పాటు చేసి కులమతాలకు అతీతంగా కలసిమెలసి ఉంటారు అన్నారు మైనార్టీ నాయ కుడు ఎండి రహీంషరీఫ్ ప్రతిఏడాది ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులు రాజకీయ పా ర్టీల నాయకులు గ్రామస్తులు అధికారులు అందర్నీ ఆహ్వానించడంచాలా సంతోషకరం అని అ న్నారు ఈ సందర్భంగా రహీంషరీఫ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎల్లప్పుడూ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ కలసిమెలసి ఉండాలి అని అన్నారు ఈసందర్భంగా ముస్లిం సో దరులకు ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకుడు గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు మధుగుల బాలకృష్ణ రాచకొండ రమేష్ కత్తుల లక్ష్మ య్య.భాస్కర్ చారి జనగాంగ్రామసర్పంచ్ లోడే రఘుగౌడ్ గ్రామపంచాయతీ వార్డుసభ్యులుము స్లిం సోదరులు గౌసుద్దీన్ ఖురిసి అబ్బు హర్షత్ అడ్డు విక్రన్ మదర్ షరీఫ్ మిలాన్ వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొని ఇఫ్తార్ విందు కార్యక్రమం విజ యవంతంచేశారు

## వాసవి ఆర్య వైశ్య సంఘం కమిటీకి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

**- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.**



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 14:**

శనివారం మేడ్చల్ గుండ్ల పోచంపల్లి లోని “హుమ్ టామ్“ కన్వెన్షన్ నందు నిర్వహించిన వాసవి ఆర్య వైశ్య సంఘం కొంపల్లి & సుచిత్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నా గెలుపుకు నా వెంట ఉండి నా గెలుపులో కీలకపాత్ర పోషించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులకు, సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, ఎమ్మెల్సీ బగ్గరపు దయానంద్, వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, ఐవిఎఫ్ తెలంగాణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సంఘం అధ్యక్షులు చిట్టీమిలా శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి తోట బిక్షపతి, కోశాధికారి పడకంటి వెంకటేశం, ఎగ్జిక్యూటివ్ ఊపాధ్యక్షులు చీల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దుగా అన్నీ రంగాల్లో మహిళలు రాణించాలి

**- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.**






**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 14 :**

శనివారం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, దుర్గా రెడ్డి, రాకేష్ జలిగాం ల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిధిగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఎక్కడైతే గౌరవం, ప్రాధాన్యత ఉంటుందో అక్కడ ఆ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా అన్నీ రంగాలలో రాణించినపుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని, సునీత విలియమ్స్, కల్పనా చావ్లా వంటి మహిళలు ధైర్యానికి, సాహసానికి ప్రతీక అని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ జగన్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, స్వామి, వెంకటేష్, కళ్లెం శ్రీనివాస్,ఎండీ. నజీరుద్దీన్, జయం చారి, రమణా రెడ్డి, ఆంజనేయులు, దిలీప్, ఎన్నా రెడ్డి, బాబు, మహేష్, ఖలీల్, స్వామి, మహిళా నాయకురాళ్లు దేవరకొండ శోభా, లక్ష్మీ రెడ్డి, స్వప్న, రాజేశ్వరి, జరీనా, పుష్ప, ఉమా, మనోహర, పద్మజ, వనజ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో కొత్తగా కలిగితురాయి వస్త్రాలయం ప్రారంభం





**ఎల్బీనగర్, వెలుతురు మార్చి 14:**

వనస్థలిపురం ప్రాంతం లోని పిస్తా హౌస్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన కలిగితురాయి వస్త్రాల యం ఘనంగా ప్రారంభమైంది. రజిని సాయి చందు, వేద మీనల్, వేద చెర్రీస్ మరియు కుటుంబ సభ్యులు కలిసి ఈ వస్త్రాలయాన్ని సాయి చందు జ్ఞాపకార్థంగా ప్రారంభించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని వారి ఇద్దరు పిల్లల చేతుల మీదుగా ప్రారంభించడం భావోద్వేగ వాతావరణాన్ని కలిగించింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి చందు జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ప్రార్థించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సాయి చందు అందరితో స్నేహపూర్వకంగా మెలిగే మంచి వ్యక్తి అని గుర్తుచేశారు. ఆయన జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కలిగితురాయి వస్త్రాలయం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో ఈ దుకాణాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు.కలికితురాయి వస్త్రాలయం ప్రత్యేకతలు గురించి మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అన్ని రకాల చీరలు ఒకే చోట లభించేలా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టు చీరలు, పార్టీ వేర్ చీరలు, డైలీ వేర్ చీరలు, కొత్త డిజైన్లతో కూడిన ఫ్యాషన్ చీరలు ఇలా మహిళలకు కావాల్సిన విభిన్న రకాల వస్త్రాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. నాణ్యతతో పాటు సరసమైన ధరల్లో వస్త్రాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. వచ్చిన అతిథులు దుకాణం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వనస్థలిపురం ప్రాంత ప్రజలకు మంచి నాణ్యమైన వస్త్రాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని స్థానికులు పేర్కొన్నారు.

## శ్రీ సాయి బాబా ఆలయ 9వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)మార్చి 14:**

శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి రాజీవ్ గాంధి నగర్ శ్రీ సాయి బాబా ఆలయ 9వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిలుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆరోగ్యంగా,సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి,సాయి రాజ్, ఏరోళ్ల విష్ణు, ఆలేటి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, బాల బ్రహ్మ చారీ, శ్రీనివాస్, సుజాత యాదవ్, జ్యోతి తో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తున్న హైడ్రా ఆగడాలను అసెంబ్లీలో నిలదీస్తాం

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 14 :**

రియల్ ఎస్టేట్ దందా కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ హైడ్రా చేస్తున్న ఆగడాలతో ఆందోళనకు గురవుతున్న బాచుపల్లి “ఏపీఆర్ ప్రణవ్ ఆంటీల్లా“ బాధితులను శనివారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎండిఏ ప్లాట్ల విక్రయాల కోసం రియల్ ఎస్టేట్ దందా చేసేందుకు గ్రీన్ జోన్ గా ఉన్న ప్రాంతంలో అక్రమంగా రోడ్డు వేస్తూ హైడ్రా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ప్రభుత్వమనేది ప్రజలకు అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి కానీ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ అనాలోచిత నిర్ణయాలను చేస్తూ హైడ్రా పేరుతో భయపెట్టడం సరికాదు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ హైడ్రా నిర్వహిస్తున్న ఆగడాలను అసెంబ్లీలో నిలదీస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఆర్ ప్రణవ్ ఆంటీల్లా సంక్షేమ సంఘం సభ్యులు రాజిరెడ్డి, నాగిరెడ్డి, సంతోష్, ఆనంద్, రమణ, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, గాజుల సుజాత, రవి కిరణ్, జ్యోతి నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ బుకింగ్ కోసం బారులు తీరిన జనాలు



**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 14 :**

సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ పట్టణంలోని భారత్ గ్యాస్ కార్యాలయం వద్ద గ్యాస్ బుకింగ్ కోసం బారులు తీరిన జనాలు అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గృహ వినియోగ వంటగ్యాస్ కొరత కారణంగా మునుముందు దొరుకుతోందో లేదో అన్న ఆందోళనలో గ్యాస్ సిలిండర్ బుక్కులను పట్టుకొని బుకింగ్ కోసం నారాయణఖేడ్ పట్టణ భారత్ గ్యాస్ ఆఫీసు వద్ద బారులు తీరిన వినియోగదారులు.

# ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో దాద్ పల్లి వెంకటేశ్వర తండాలో బోరు వేయించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- ఎమ్మెల్యే గారి సహకారంతో దాద్ పల్లి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మంచాల వెలుతురు మార్చి 14:**
శనివారం రోజున మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుండి దాద్ పల్లి అనుబంధ గ్రామం అయినా వెంకటేశ్వర తండాలోప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది అవుతుంది అని స్థానిక నా యకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే స్పందించి బోరు వేయించా డుగత ఆరు నెలల కింద బోర్ మంజూరు కావడం జరిగింది దీనికి అడగగానే స్పందించి బోరు వేయించిన ప్రియతమా ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే గారి సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థా యిలో అభివృద్ధి చేస్తాం అని అన్నారుఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు న ర్సింగ్ శేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్ వెంకటరమణ గౌడ్ పాలకూర శేఖర్ గౌడ్ జాటోత్ రాజు నాయక్ మామిడిపల్లి శ్రీనివాస్ కంటెస్టెంట్ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ జాతోత్ రవి వార్డు మెంబర్లు రమేష్ హీర మాధవి నీలా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్య క్షుడు అధ్యక్షులుగుజ్జుల శ్రీధర్ తదితరులుపాల్గొన్నారు.

# ఇంటి నుండి కొండగట్టు దాకా పాదయాత్ర చేసిన చేసిన బిజెపి బూత్ అధ్యక్షులు చిందం అంజి..

**కరీంనగర్ వెలుతురు మార్చి 14:**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ శనివారం రోజున తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం శ్రీ మహాశక్తి దేవాలయానికి బిజెపి శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. శ్రీ మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర కొండగట్టు దాకా కొనసాగింది. అయితే కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ ఆలుగునూరు పరిధిలోని (శ్రీ వెంకటేశ్వర కాలనీ) 133 పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి శనివారం రోజున జరిగిన అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం ఇంటి నుంచే పాదయాత్ర మొదలుపెట్టారు. అలుగునూరుకు శివారులో ఎల్ఎండి కాలనీకి సమీపంలో నివసించే చిందం అంజి ఉదయాన్నే స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకొని అక్కడినుండి పాదయాత్రగా



శ్రీ మహాశక్తి దేవాలయానికి వచ్చారు. తదనంతరం మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమైన యాత్రలో పాల్గొని కొండగట్టు దాకా పాదయాత్ర చేసి అంజన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కైవసం చేసుకుంటే పాదయాత్రతో వచ్చి ఆంజనేయ స్వామి మొక్కు తీర్చుకుంటానని ప్రకటించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అడుగులో అడుగు వేయాలనే ఉద్దేశంతో ఇంటి నుంచే పాదయాత్ర మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు.

# కెపిహెచ్బి గోపాల్ నగర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం సుమారు 200 మంది పరీక్షలు..



**కూకట్ పల్లి, మార్చి 14 వెలుతురు:**
కేపిహెచ్బి కాలనీ గోపాల్ నగర్‌లోని వెస్ట్రన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి తన భార్య మందలపు రోజారాణి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా బసవకతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది మహిళలు, పురుషులు పాల్గొని క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. సమాజంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు పరీక్షలు చాలా అవసరమని తెలిపారు. అనంతరం మందలపు సాయిబాబు చౌదరి మాట్లాడుతూ ప్రజలు భయపడకుండా బాధ్యతగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ ఆధారిత ఆహారం, జీవన శైలిలో మార్పులు వంటి కారణాల వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని ఆయన అన్నారు. ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే నేడు ఉదయం 9 గంటల నుంచి 6వ ఫేజ్‌లోని సీనియర్ సిటిజన్ భవన్‌లో మరో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన క్యాన్సర్ వైద్య సేవలను అందించడంలో ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, డాక్టర్ బిందు, శ్రవణ్ కుమారి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అబ్దుల్, డాక్టర్ అభిబ, లైన్స్ రేఖ, కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, సత్య, రత్నాకర్, నవీన్, త్రినాధ్, అన్నపనేని సురేంద్ర, మారుపూడి రత్న, మీసాల రాజు, సందీప్, వీరన్న బాబు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారా అథ్లెట్ పోటీల్లో జిల్లా అథ్లెట్ల అద్భుత ప్రదర్శన

**వరంగల్,మార్చి14( వెలుతురు):**

వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్లు ఏ.లోకేష్, పి.మమత ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మార్చి 11 నుంచి 14 వరకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పోటీలు జరిగాయి. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఏ.లోకేష్ ఎఫ్–46 విభాగం) తన ప్రతిభను చాటుతూ జావెలిన్ త్రో, షాట్‌పుట్ విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించి రాష్ట్ర ఖ్యాతిని చాటారు. పి.మమత కూడా అసాధారణ ప్రతిభ కనబరిచి షాట్‌పుట్, జావెలిన్‌త్రో విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. వారి విజయంపై క్రీడా అధికారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని వెల్లడించారు.

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో బాగంగా గ్రామపంచాయతిలో పలు కార్యక్రమాలు నిర్వహించారు











**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి. 13**
కామారెడ్డి జిల్లా దలంలోని బిక్నూర్ గ్రామపంచాయతీ , కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామపంచాయతీలను సందర్శించిన (ఇన్‌ఛార్జ్) శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం గ్రామపంచాయతీల్లో పలు కార్యక్రమాలు నిర్వహించబడినవి. గ్రామపంచాయతీలు నిర్వహిస్తున్న నర్సరీలలో మెయింటెనెన్స్ పనులను గుర్తించడం, గ్రీన్ షేడ్ (షేడ్ నెట్) ఏర్పాటు చేయడం, ఖాళీగా ఉన్న బ్యాగులలో విత్తనాలు నాటడం ద్వారా 100% మొలకెత్తేలా చర్యలు తీసుకోవడం వంటి పనులు చేయాల్సిందిగా సూచించబడింది. అదేవిధంగా గ్రామాలలో ఉన్న వీధి కుక్కలను సర్వే ద్వారా గుర్తించి వాటికి వ్యాక్సినేషన్ చేయించడం , స్టెరిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని సూచించబడింది. అలాగే నేషనల్ హైవే 44 , 161 రహదారుల పై ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే కార్యక్రమం కూడా చేపట్టబడింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి (ఇన్‌ఛార్జ్) శ్రీనివాస్ బిక్నూర్ మండలంలోని బిక్నూర్ గ్రామపంచాయతీ , కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామపంచాయతీలను సందర్శించి నర్సరీలను పరిశీలించారు. బిక్నూర్ గ్రామపంచాయతీ నందు షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిక్నూర్ , కామారెడ్డి ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# కామారెడ్డి లోఈ నెల 22 న మెగా జాబ్ మేళా







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 13**
ఈ నెల 22వ తేదీన మెగా జాబ్ మేళాను కామారెడ్డి పట్టణంలో పార్శి రాములు కళ్యాణ మండపం వద్ద నిర్వహించబోతు న్నట్లు టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా ఐటీ, ఇన్ఫర్మేషన్, హెల్త్, బ్యాంక్, అండర్ గ్రాడ్యుయేట్, బ్యాంకింగ్, ఫార్మసీ, సర్వీస్ సెక్టార్, మార్కెటింగ్ తదితర రంగాలలో ఉద్యోగ అవకాశాలుఉంటాయన్నారు. ఎస్సెస్సి, ఇంటర్, గ్రాడ్యుయేట్, పీజీ విద్యార్థులకు కామారెడ్డిలోనే ఉన్నత ఉద్యోగాలు సంబందించిన ఇంటర్వ్యూ నిర్వహించాలని ఉద్దేశంతో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 50కిపైగా ప్రముఖ కంపెనీలు, కామారెడ్డి ప్రాంతంలోని వివిధ సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూ నిర్వహించబోతున్నారని 2000 మందికి ఉద్యోగ అవకాశాలు కామారెడ్డి నియోజకవర్గం పరిధిలో నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో చేస్తున్నామున్నారు. క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామనీ యువతకు కామారెడ్డి నియోజకవర్గంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం +జ= చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసామని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో,కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, గడ్డం మీది మహేష్, మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,రంగ రమేష్ గౌడ్, సబ్బాని హరికృష్ణ, గంగారాములు,బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్,రాశేఖర్, సునీల్, అరుణ్, పాల్గొన్నారు.

# నిష్పక్షపాతమే మీడియా విశ్వసనీయతకు పునాది కుషాయిగూడలో 'మెట్రో ఉదయం' తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ప్రారంభం

**- ప్రజలుప్రభుత్వం మధ్య వారధిగా మీడియా పని చేయాలి**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**కుషాయిగూడ, మార్చి 14 వెలుతురు:**
ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత మీడియాపై ఉందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కుషాయిగూడలో మెట్రో ఉదయం తెలుగు, ఇంగ్లీష్ దినపత్రికలతో పాటు మెట్రో ఉదయం టీవీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీడియా ప్రజలు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మీడియా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే మీడియాకు సమాజంలో విశ్వసనీయత పెరుగుతుందని తెలిపారు. ఈ దిశగా మెట్రో ఉదయం దినపత్రికలు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. చర్లపల్లి మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ మాజీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ మీడియా మరియు రాజకీయాలకు ప్రత్యక్ష సంబంధం ఉందన్నారు. నగర అభివృద్ధిలో బొంతు కుటుంబం ప్రత్యేక పాత్ర పోషించిందని తెలిపారు. మీడియా సహకారంతోనే రాజకీయ నాయకుల ఎదుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, టీఆర్పీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే జానయ్య యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి సుజాత, మెట్రో ఉదయం చైర్మన్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ చైర్మన్ సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ సిహెచ్ శ్రీహరి, గౌరవాధ్యక్షులు రామ్మూర్తి, భద్రయ్య చారి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకటరెడ్డి, ది ఆదర్శ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్ర మూర్తి, సలహాదారు బెలిదే అశోక్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**కూకట్ పల్లి, మార్చి 14 వెలుతురు:**
కేపిహెచ్‌బి కాలనీ 5వ ఫేజ్‌లోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, వీర మహిళల సమక్షంలో పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచుతూ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ తాళ్లూరి రాము, ప్రచార కమిటీ కార్యదర్శి ఆర్కే సాగర్, రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో 2014లో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్



నేతృత్వంలో జనసేన పార్టీ స్థాపించబడిందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన పార్టీగా జనసేన ఎదుగుతోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న విధానాలు దేశవ్యాప్తంగా ప్రజలను ఆకర్షిస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతూ ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలు, గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# కోహిర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

**- పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 14:**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కోహిర్ పట్టణంలో కాంగ్రెస్ నాయకుడు మీర్ ముజఫ్ఫర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జహీరాబాద్ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ , హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసిఉద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు.దఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, పరస్పర గౌరవం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందుల ద్వారా మత సామరస్యం పెంపొందుతుందని, వివిధ మతాలకు చెందిన ప్రజలు కలిసి పండుగలను జరుపుకోవడం సమాజంలో ఐక్యతను బలపరుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ మాసం ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు మత సామరస్యాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, వైస్ చైర్మన్ హన్నన్ జావీద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శంషీర్, కౌన్సిలర్లు అహ్మద్ అహ్మద్, అహ్మద్, జగదీశ్, శిరీష రాణి, శ్రీకాంత్, సర్పంచులు రాజ్ కుమార్, విద్యాసాగర్, మాజీ ఎంపీపీ శౌకత్ అలీ, మాజీ ఎంపీటీసీ మల్లన్న పాటిల్, కాంగ్రెస్ నాయకుడు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బావిలో క్రేన్ పడి ముగ్గురు కూలీల దుర్మరణం

**జయశంకర్ భూపాలపల్లి,మార్చి14( వెలుతురు):**
జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలంలో విషాదం చోటు చేసుకుంది. కోర్కిశాల గ్రామంలో వ్యవసాయ బావి పూడిక తీస్తుండ గా ప్రమాదవశాత్తు క్రేన్ బావిలో పడడంతో ముగ్గురు కూలీలు మృతి చెందారు. సుకినే వాసుదేవరావు (48), బండారి అభిలాష్ (16), పైడయ్య (53) ఈ ఘటనలో దుర్మరణం చెందారు. అభిలాష్ పదవ తరగతి పరీక్షలు రాసి కూలి పనికి వచ్చి మృత్యువాతపడ్డాడు.

## బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**నెల్లూరు,మార్చి14( వెలుతురు):**

కోవూరులోని బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. పాఠశాలలో ఏవైనా సమస్యలున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆమె స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులు ఆరు బయట కూర్చుని భోజనం చేయడం చూసిన ఎమ్మెల్యే గమనించారు. త్వరలోనే పాఠశాల ఆవరణలో డైనింగ్ హాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. భోజన నాణ్యతను పరీక్షించేందుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్వయంగా విద్యార్థినుల మధ్య కూర్చుని వారితో కలిసి భోజనం చేశారు. వంటకాల రుచి, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత విషయంలో ఎక్కడ కూడా రాజీ పడొద్దని నిర్వాహకులకు సూచించారు.

## పేదలకు అందుబాటులోకి టిడ్కో ఇళ్లు

**- ఉగాది నాడు అందించనున్న ప్రభుత్వం**

**తిరుపతి,మార్చి14( వెలుతురు):**

సొంతిల్లు కట్టుకోవాలనే నిరుపేదల కలను నిజం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది పండుగ ముందే అదిరిపోయే శుభవార్తను అందించింది. తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలోని బిరదవాడ వద్ద నిర్మించిన 2,064 టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తెలుగు కొత్త సంవత్సరం ఉగాదిని పురస్కరించుకుని, మార్చి 17న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ భారీ గృహ సముదాయాన్ని అధికారికంగా ప్రారంభించి, నిరుపేదలకు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం అందించే ఈ కానుకతో వందలాది కుటుంబాల్లో పండుగ వెలుగులు ముందే రానున్నాయి. ఈ ప్రాజెక్టు చరిత్రను పరిశీలిస్తే, గత టీడీపీ హయాంలోనే నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలోని 36 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అప్పట్లోనే సుమారు 70 శాతం పనులు పూర్తయినప్పటికీ, తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాలు , ప్రభుత్వం మారడంతో ఈ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. అయితే, ఇటీవల మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన టిడ్కో ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించింది. సుమారు రూ. 168 కోట్ల వ్యయంతో, నేషనల్ హైవే 16 పక్కన నిర్మించిన ఈ ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి, సకల మౌలిక వసతులతో వీటిని సుందరంగా తీర్చిదిద్దింది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉగాది నాటికి గృహ ప్రవేశాలు చేయించాలనే లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం, ఈ నెల 17నే ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. సకల సదుపాయాలతో కూడిన ఈ ఇళ్లు అందుబాటులోకి రావడంతో లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న క్రమంలో, ఈ టిడ్కో ఇళ్ల పంపిణీని ప్రభుత్వం ఒక మైలురాయిగా భావిస్తోంది. ఉగాది పండుగకు ముందే నిరుపేదలు తమ సొంతింటి గడప తొక్కబోతుండటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## శరవేగంగా విశాఖ-భోగాపురం ఎయిర్‌పోర్టు రోడ్డు

**- విశాఖ పర్యటనలో మంత్రి నారాయణ వెల్లడి**

**విశాఖపట్నం,మార్చి14( వెలుతురు):**

విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఇప్పటికే 54 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయని అన్నారు. భూ యజమానులతో మాట్లాడి ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విశాఖ నగరంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్‌తో కలిసి మంత్రి నారాయణ పర్యటించారు. సీతమ్మధారలోని మురికివాడను పరిశీలించారు. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని కలిపే మాస్టర్‌ఎ÷-లాన్ రోడ్లు, నేరెళ్లవలస నుంచి కొత్తవలస, బోయపాలెం, కాపులుప్పాడ రోడ్డు, భీమిలి నుంచి దొరతోట జంక్షన్‌కు వెళ్లే రోడ్డును పరిశీలించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభం నాటికి మాస్టర్ ఎ÷-లాన్ రోడ్లు పూర్తి చేస్తామని నారాయణ అన్నారు. ' సీతమ్మధార ప్రైవేట్ స్థలంలోని మురికివాడ వాసులను ఆదుకుంటాం. సుమారు 200 కుటుంబాలు ఇళ్లు, షెడ్లు వేసుకొని ఉంటున్నాయి. సీతమ్మధార ఏఎస్ఆర్ నగర్‌లోని మురికివాడను ఆధునికీకరిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు.

## నిడదవోలులో పలు అభివృద్ధి కార్యక్రమాలు: మంత్రి

**కాకినాడ,మార్చి14( వెలుతురు):**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. పట్టణంలో రూ. 90.41 లక్షల నిధులతో 6, 13, 16, 23వ వార్డుల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దుర్గేశ్ మాట్లాడుతూ పట్టణాన్ని ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం కారణంగా ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కృష్ణవేణి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

**రాజంపేట,మార్చి14( వెలుతురు):**

ప్రజలకు సురక్షితమైన, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాజంపేట నియోజకవర్గం తెదేపా బాధ్యుడు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఒంటిమిట్టలో శనివారం దర్జిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రజలకు, విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ ప్రయాణికులకు ఇక నుంచి రవాణా కష్టాలు తగ్గుతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకుముందు కొత్తపల్లె, దర్జిపల్లె గొల్లపల్లె, పెన్నపేరూరు, నరసన్న గారి పల్లె గ్రామ ప్రజలు నూతన బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 16 నుంచి ఎపిలో టెన్త్ పరీక్షలు

**- కేంద్రాలను తనిఖీ చేసిన భూమా అఖిలప్రియ**



**నంద్యాల, మార్చి14( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో ఆళ్లగడ్డ పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, లైటింగ్ సదుపాయాలు సరిగా ఉన్నాయా, లేదా అని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలు ఉన్న చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీటి వసతిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు... గురుకుల పాఠశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ మధ్యహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం విషయంలో అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తను పరిశీలించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

## అనారోగ్యానికి అడ్డుకట్ట... ఆరోగ్య రక్షణలో దిక్సూచిగా యోగా

*సంప్రదాయ ఆరోగ్య పద్ధతిగానే కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా కూడా గత దశాబ్ద కాలంగా యోగా విస్తృత గుర్తింపును పొందుతోంది. శాస్త్రీయంగానూ దీనికి రుజువులున్నాయి. దేశ సాంస్కృతిక వారసత్వంగానే కాదు.. ప్రజారోగ్య రంగంలో శక్తిమంతమైన సాధనంగా యోగాను అవగతం చేసుకోవడానికి వైజ్ఞానిక పరిశోధనలు, డిజిటల్ ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం వంటివన్నీ విశేషంగా దోహదం చేస్తున్నాయి.*



**ప్రతాపరావు జాదవ్**

(రచయిత కేంద్ర ఆయుష్ శాఖ సహాయ (స్వతంత్ర హోదా), ఆరోగ్య - కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి)

సంప్రదాయ వైద్యం (యోగా) కోసం డబ్ల్యూహెచ్‌వో అనుబంధ కేంద్రంగా మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా సంస్థ (ఎండీఎన్ఐవై) ఎంపికవగా.. మరోసారి 2025 2029 కాలానికి దీన్ని పునరుద్ధరించారు. యోగా పరిశోధనలో భారత అగ్రగణ్యతను ఇది స్పష్టం చేస్తోంది. అసాంక్రామిక వ్యాధుల నివారణ కోసం శాస్త్రీయ ఆధారాలతో కూడిన యోగా పద్ధతులను ప్రోత్సహించడంలో సంస్థ ప్రాధాన్యానికి ఇది నిదర్శనం. ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఢిల్లీ ఎయిమ్స్, లేడీ హార్డింజ్ వైద్య కళాశాల, కేంద్ర యునానీ ఔషధ పరిశోధన మండలి, ఢిల్లీలోని న్యూక్లియర్ ఔషధ - అనుబంధ విజ్ఞాన శాస్త్రాల సంస్థ ఈ కృషిలో కీలక భాగస్వాములుగా ఉన్నాయి. ఈ సంస్థలన్నింటి సహకారంతో మధుమేహం, ఊబకాయం, మానసిక ఒత్తిడి సంబంధిత రుగ్మతల్లాంటి అసాంక్రామిక వ్యాధుల నివారణ కోసం యోగా ఆధారిత విధానాలపై ఈ కేంద్రం సాంకేతిక మార్గదర్శకాలను రూపొందించడంతోపాటు పరిశోధనలను ముమ్మరం చేస్తోంది. అంతర్జాతీయ సంస్థలు కూడా ఈ ప్రయత్నాల్లో పాలుపంచుకుంటున్నాయి. యోగాకు శాస్త్రీయ ప్రాతిపదికలను మరింత బలోపేతం చేయడమే కాకుండా - ముందుస్తు ఆరోగ్య సంరక్షణ దిశగా శాస్త్రీయ ఆధారాలున్న, తక్కువ వ్యయంతో, విస్తృతంగా అమలు చేయదగిన సాధనంగా యోగా సమర్థతను ఇది చాటుతోంది. సంస్థాగతంగా యోగా శాస్త్రీయ ప్రాతిపదికలను ఎండీఎన్ఐవై మరింత బలోపేతం చేస్తోంది. శరీర ధర్మశాస్త్రం, జీవ రసాయన శాస్త్రం, బయోమెకానిక్స్, మనో విజ్ఞాన శాస్త్ర పరిశోధన ప్రయోగశాలల ద్వారా.. యోగా వల్ల కలిగే మనో-శారీరక, జీవ రసాయన మార్పులనూ, వృద్ధాప్య ప్రక్రియలో యోగా పాత్రనూ, జీవనశైలి సంబంధిత రుగ్మతలపై యోగా ప్రభావాన్నీ ఈ సంస్థ నిశితంగా పరిశీలిస్తోంది. ఆధునిక శాస్త్రీయ ప్రమాణాలతో సంప్రదాయ విజ్ఞానాన్ని అనుసంధానించడంలో భారత్ అంకితభావానికి ఇది నిదర్శనం.

వైజ్ఞానిక ఆధారాలున్న పద్ధతులను నేరుగా ప్రజల దైనందిన జీవితాల్లోకి తీసుకెళ్తూ.. డిజిటల్ వేదికలు యోగా పరిధిని మరింత విస్తృతపరిచాయి. యోగా ప్రామాణికతనూ, చికిత్సా విలువలనూ కాపాడుతూనే, విస్తృతంగా దాన్ని ప్రజలకు ఎలా చేరువ చేయవచ్చో ఎమ్-యోగా మొబైల్ అప్లికేషన్, వై-బ్రేక్ ప్రొటోకాల్ వంటి కార్యక్రమాలు నిరూపిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో రూపొందించిన 'ఎమ్-యోగా'ను ఇప్పటికే 1.1 లక్షల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. అందుబాటులో ఉండే డిజిటల్ ఆరోగ్య సాధనాలపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తిని ఇది ప్రతిబింబిస్తోంది. అదేవిధంగా 'వై-బ్రేక్' కార్యక్రమం రోజూ పనివేళల్లో 5 నుంచి 10 నిమిషాల యోగా విరామ సమయంగా కేటాయించేలా ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే 33 లక్షలకు పైగా ప్రభుత్వాధికారులు ఇందులో భాగస్వాములయ్యారు.

ఈ కార్యక్రమాల ద్వారా వెలువడుతున్న పరిశోధన ఫలితాలు, ప్రజల భాగస్వామ్య గణాంకాలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి. క్రమం తప్పకుండా వై-బ్రేక్ పద్ధతులను పాటించడం వల్ల కొన్ని వారాల్లోనే మానసిక ఒత్తిడి 40 శాతం వరకు తగ్గుతున్నట్టు వెల్లడైంది. మానసికంగా చురుగ్గా ఉండడం, భావోద్వేగ స్థిరత్వం, నిర్ణయాత్మక సామర్థ్యం మెరుగుపడడంతోపాటు.. కార్టిసాల్ స్థాయి వంటి శారీరక సూచీల్లోనూ సానుకూల మార్పులు వస్తున్నట్టు అధ్యయనాల ద్వారా వెల్లడవుతోంది. మెడ, భుజం, నడుము నొప్పి తగ్గడం, ప్రాణాయామం ద్వారా శ్వాస సామర్థ్యం మెరుగుపడడం, మొత్తంగా జీవశక్తి పెరగడం వంటి శారీరక ప్రయోజనాలు కనిపిస్తున్నాయి. స్క్రీన్లను చూస్తూ గంటల కొద్దీ ఒకేచోట కూర్చుని ఉండే నేటి పని వాతావరణాల్లో ఇవి అత్యంత ఆశాజనకమైన ఫలితాలనే చెప్పాలి. 'వై-బ్రేక్' కార్యక్రమం వల్ల గైర్హాజరీ తగ్గడంతోపాటు ఉద్యోగుల నైతిక స్థైర్యం పెంపొందుతోంది. అలాగే పని - జీవనం మధ్య ఆరోగ్యకరమైన సమతౌల్యం మెరుగుపడుతోంది. వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు సంస్థాగత శ్రేయస్సునూ పెంపొందించడంలో యోగా సమర్థతకు ఇది నిదర్శనం.

మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా సంస్థ, కేంద్ర యోగా - ప్రకృతి వైద్య పరిశోధన మండలి సంయుక్తంగా నిర్వహించిన 'జాతీయ ప్రాకృతిక చికిత్సల సదస్సు - 2026' సందర్భంగా.. శాస్త్రీయ ధ్రువీకరణల ప్రాధాన్యాన్ని కూడా నిపుణులు ప్రముఖంగా ప్రస్తావించారు. కచ్చితమైన పరిశోధనలు, వివిధ విభాగాల మధ్య సమన్వయం, పటిష్టమైన డిజిటల్ భాగస్వామ్యం ద్వారా.. ఆధునిక ఆరోగ్య రక్షణ వ్యవస్థలతో యోగాను ఏకీకృతం చేయాలనీ, తద్వారా స్పష్టమైన ఫలితాలను సాధించగలమనీ నిపుణులు స్పష్టం చేశారు.

ప్రపంచం యోగాను చూస్తున్న తీరు గణనీయంగా మారుతోందని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. యోగా ఇప్పుడు వ్యక్తిగత ఆరోగ్య సాధనం మాత్రమే కాదు.. ప్రజారోగ్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల మార్గం కూడా. విజ్ఞానంతోనూ, సాంకేతికతతోనూ సంప్రదాయాన్ని మేళవించడం ద్వారా.. ప్రపంచ యోగా క్రాంతికి ఇది చోదక శక్తిగా నిలుస్తోంది. తద్వారా అంతర్జాతీయంగా ఆరోగ్య రంగంలో ముందంజలో నిలిచేలా భారత్ స్థానాన్ని మరింత సుస్థిరం చేస్తోంది.

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి వంద రోజుల కౌంట్‌డౌన్ మార్చి 13తో మొదలవుతోంది. ఒక పురాతన జీవన విధానంగా మొదలై.. నేడు విశ్వవ్యాప్త గుర్తింపు పొందిన, శాస్త్రీయ ఆరోగ్య సాధనంగా నిలిచిన యోగా పరిణామ విశేషాలను చర్చించుకునేందుకు ఇది సరైన తరుణం. దైనందిన యోగ సాధనను ఆరంభించేలా, లేదా గతంలో మానేసిన యోగ సాధనను తిరిగి మొదలుపెట్టేలా.. ఈ వంద రోజులూ మనకు స్ఫూర్తినివ్వాలి. కుటుంబ సభ్యులూ, మిత్రులూ, మన ఇరుగుపొరుగూ ఒక జీవన విధానంగా యోగాను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించేందుకు ఇదే సరైన తరుణం.

యోగాను మన దైనందిన జీవితంలో అంతర్భాగం చేసుకోవడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా.. సామాజిక సంక్షేమాన్నీ, సంస్థాగత సామర్థ్యాన్నీ, సామాజిక సామరస్యాన్నీ పెంపొందించిన వాళ్లమవుతాం. నేడు పరిశోధనలు, సాంకేతికత, అంతర్జాతీయ సహకారం ద్వారా భారత్ నిశ్చయాత్మకంగా మరో అడుగు ముందుకేస్తోంది. కాలాతీతమైన యోగ విజ్ఞానాన్ని శాస్త్రీయంగా ధ్రువీకరించి.. ఆరోగ్యానికీ, సమతౌల్యానికీ, శ్రేయస్సుకూ ఒక సుస్థిరమైన సార్వజనీన మార్గంగా నిలుపుతోంది.

## సంక్షేమ పథకాల్లో పారదర్శకత - సాంకేతికతతో అక్రమాలకు చెక్

**హైదరాబాద్, మార్చి14( వెలుతురు):**

తెలంగాణలో పాలనా యంత్రాంగాన్ని మరింత చైతన్యవంతం చేస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ఒక సమగ్రమైన రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో వార్డు సభ్యులు, సర్పంచుల నుంచి మేయర్ల వరకు ప్రతి ప్రజాప్రతినిధిని భాగస్వాములను చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కేవలం అధికార యంత్రాంగమే కాకుండా, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైనప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం జిల్లా కేంద్రాల్లో ప్రజాప్రతినిధులకు వారి విధులు, బాధ్యతలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన సమాచారాన్ని ప్రింటెడ్ మెటీరియల్ రూపంలో అందజేయనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఫేషియల్ రికగ్నిషన్ సాంకేతికత ప్రతి పథకంలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆసరా పింఛన్లలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆసరా పింఛన్లలో ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా సుమారు 3 లక్షల మంది అనర్హులను తొలగించింది ప్రభుత్వం. సాంకేతికతను సక్రమంగా వినియోగించుకపోవడం వల్ల గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గ్రామ, వార్డు సభల్లో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను బహిరంగంగా వెల్లడించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కలుగుతున్న లబ్ధిని లెక్కలతో సహా వివరించడం ద్వారా పాలనలో జవాబుదారితనం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సంప్రదాయం నుంచి ఆధునికతవైపు




తెలంగాణ అన్నదాతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ముఖ్యంగా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. వ్యవసాయ పంప్‌సెట్‌ల స్థానంలో సోలార్ పంప్ సెట్? వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని, ఇళ్లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆదాయం పొందే మార్గాలపై అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖకు సూచించారు. వ్యవసాయం శాఖ కేవలం విత్తనాలు, ఎరువులు పంపిణీకే పరిమితం కాకుండా శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని సకాలంలో రైతులకు అందించే, ఏ నేలలో ఏ పంట వేస్తే లాభదాయకమో సూచించాలని ఆదేశించారు. యూరియా యాప్‌లో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి, నానో యూరియా వినియోగాన్ని క్షేత్రస్థాయి ప్రదర్శనల ద్వారా రైతులకు చేరువ చేయాలని నిర్ణయించారు. నాణ్యమైన సేవల దిశగా రాష్ట్రంలోని ప్రభుత్వం వైద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్థానిక పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలతో అనుసంధానం చేయనున్నారు. మెడికల్ కాలేజీల్లో అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన వైద్యులు, ప్రొఫెసర్ల సేవలు సామాన్య ప్రజలకు కూడా అందేలా రిఫరల్ విధానాన్ని బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. విద్యా రంగంలో సంస్కరణలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగాన్ని అరికట్టే బాధ్యతను విద్యాసంస్థల యాజమాన్యాలకే అప్పగించారు. విద్యార్థుల మానసిక స్థితిని గమనిస్తూ వారికి సరైన మార్గదర్శనం చేసేందుకు ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలో సైకాలజిస్టులను నియమించడం తప్పనిసరి చేయనున్నారు. మరోవైపు మధ్యాహ్నం భోజన పథంలో ఎక్కడా అంతరాయం కలగకుండా ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు చెల్లించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ప్రజాభద్రత, మౌలిక సదుపాయాలు రహదారి భద్రతకు పెద్దపీట వేస్తూ, రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారులపై గుంతలు, ప్రమాదకర ప్రాంతాల సమాచారం పంపేందుకు ఒక ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రజలు పంపేసమాచారం ఆధారంగా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. ఆర్టీసీ, సరకు రవాణా వాహనాల డ్రైవర్ల కోసం వారు నిరంతరం కలుసుకునే చోట్లే ఉచిత కంటి పరీక్షల శిబిరాలను నిర్వహించాలని రవాణా శాఖకు ఆదేశించారు. నగరాల్లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, విద్యార్థి హాస్టళ్ల భద్రత, అనుమతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వాటి యాజమాన్యాలను జవాబుదారీ చేయాలని సూచించారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ఓఆర్ఆర్ పరిసరాల్లో నిర్మాణ వ్యర్థాలను పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీలను బాధ్యులను చేస్తూ జరిమానాలు విధించాలని ఆదేశించారు

## పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు

**- బాటిళ్లలో వాటిని సరఫరా చేస్తే కఠిన చర్యలు**

**- తమిళనాడు ఘటనలో డీలర్‌షి రద్దు చేసిన కేంద్రం**

**- ఇంధన సరఫరాలపై పెట్రోలియం శాఖ కీలక ఆదేశాలు జారీ**

**న్యూఢిల్లీ,మార్చి14( వెలుతురు):**

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందు జాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్ ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీచేసింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది.



సాధారణ కంటెయినర్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఇక గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఇటీవల మార్కెటింగ్ ఆయిల్ రి÷నైరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్‌పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ రి÷నైరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలిపారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది. కీలక రంగాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా జరిగేలా మార్గదర్శకాల రూపకల్పన, అమలు బాధ్యతలను రాష్ట్రాలకు బదిలీ చేసింది.

# నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**- తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం**

**- కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు**



**న్యూఢిల్లీ,మార్చి14( వెలుతురు):**

గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బ్జడెట్లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

# తమిళ కవి వైరముత్తుకు జ్ఞానపీఠం

**- అభినందనలు తెలిపిన స్టాలిన, కమల్ హసన్**



**చెన్నై,మార్చి14( వెలుతురు):**

సాహితీ పురస్కారాల్లో అత్యున్నతమైన జ్ఞానపీఠ్ పురస్కారానికి 2025వ ఏడాదికిగాను తమిళ సినీ గేయ రచయిత వైరముత్తు పేరును ఎంపిక కమిటీ శనివారం ప్రకటించింది. ఆయనకు ముఖ్యమంత్రి స్టాలిన్, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ తదితరులు తమ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తేని జిల్లా మేట్టూర్‌లో 1953లో జన్మించిన వైరముత్తు కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడు రాసిన 'వైకరై మేఘంగళ్' కవితా సంకలనం అప్పట్లోనే ఓ మహిళా కళాశాలకు పాఠ్యాంశంగా మారింది. తమిళనాడు ప్రభుత్వ అధికారిక భాషా కమిషన్‌లో పని చేస్తున్నప్పుడే 1980లో దర్శక దిగ్గజం భారతీరాజా తెరకెక్కించిన 'నిళల్గళ్' చిత్రం ద్వారా సినీ గేయరచయితగా తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయమయ్యారు. కవితలు, నవలలు తదితర సుమారు 40 పుస్తకాలు, సినిమాలో సుమారు 7,500 పాటలు రాశారు. ఇప్పటికే ఆయన సాహిత్య అకాడమీ, సాధన సమ్మాన్, పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు. ఉత్తమ గేయ రచయితగా 7 సార్లు జాతీయ పురస్కారాలు అందుకున్న ఏకైక రచయిత ఆయన మాత్రమే. ఉత్తమ గేయ రచయితగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 6 సార్లు పురస్కారాలు అందుకున్నారు. జ్ఞానపీఠ్ పురస్కారాన్ని ఇప్పటికే రాష్ట్రానికి చెందిన అఖిలన్ (1975), జయకాంతన్ (2002) అందుకోవడం గమనార్హం. జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికైన వైరముత్తుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ అభినందనలు తెలిపారు. 'తన కవితా పటిమతో తమిళ భాషను శాసిస్తున్న 'కవిపేరరసు' (కవి సామ్రాట్) వైరముత్తుకు జ్ఞానపీఠ్ పురస్కారం దక్కింది. ఈ రోజే నేను వైరముత్తును కలిసి మాట్లాడాను. ఆ భేటీ ముగిసిన కొద్దిసేపటికే ఈ తీపి కబురు రావడం ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసింది' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# ప్రయాణికుల్లా వస్తారు..దోపిడీ చేస్తారు

**- వాహనాల్లో వచ్చే దోపిడీ ముఠా అరెస్ట్**

**సూర్యాపేట,మార్చి14( వెలుతురు):**

ప్రయాణీకుల్లాగే ఆటోలో వస్తారు. డ్రైవర్ తో పాటు ప్యాసెంజర్లు కూడా వాళ్లే ఉంటారు. ఫలానా టౌన్ కు వెళ్తుందని, ఫలానా ఏరియాకు వెళ్తుందని చెప్పి ఎక్కించుకుంటారు. ఆ తర్వాత వెళ్లాల్సిన స్టాప్ వచ్చినప్పటికీ ఆటో ఆపరు. ఎవరూ లేని ప్రదేశాల్లోకి తీసుకెళ్లి దోపిడీ మొదలెడతారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఇలాంటి దోపిడీకి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను సూర్యాపేట జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం వెల్లడించారు. జిల్లా ఎస్పీ నరసింహ చెప్పిన వివరాల ప్రకారం.. ప్యాసెంజర్ల వద్ద బంగారం చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు సీసీఎస్ పోలీసులు. ఆటోలో ప్రయాణీకుల్లా నటించి జనాలను నిశ్శబ్ద ప్రదేశంలోకి తీసుకెళ్తారు. ప్యాసెంజర్ల ను బెదిరించి బంగారం చోరీలకు పాల్పడతారు. దొంగల ముఠాను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రెండున్నర లక్షల విలువలైన18 గ్రాముల బంగారం , 1.5 కేజీల వెండి , 3 ఆటోలు , 1 బైక్ స్వాధీనం చేసుకున్నారు. గతంలో నిందితులపై ఏపీ, తెలంగాణాలో 9 దోపిడీ కేసులు నమోదైనట్లు చెప్పారు ఎస్పీ. ఇలాంటి ఘటనల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రతి అడుగు విజయమే

**- తొలి మెట్టుకు గ్రాడ్యుయేషన్ సంబురాలు..**

**- రేపటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్న సంస్కార్ ది - లైఫ్ స్కూల్**

**- ఘనంగా యూకేజీ గ్రాడ్యుయేషన్, మహిళా దినోత్సవ వేడుకలు..**

**- బాల్యం నుంచే విద్య, క్రమశిక్షణ ముఖ్యం..**

**- మోహన వంశీ సంస్కార్ స్కూల్ సీఈఓ**



**హైదరాబాద్, మార్చి 14 (వెలుతురు):**

చిన్నారుల విద్యా ప్రయాణంలో తొలి మెట్టైన యూకేజీ గ్రాడ్యుయేషన్‌ను సంబరాలను ఘనంగా నిర్వహించి రేపటి తరానికి ఆదర్శంగా నిలిచింది సంస్కార్ ది – లైఫ్ స్కూల్. పిల్లలని ప్రతి విషయంలో ప్రోత్సహిస్తూ సమాజానికి మేలుకొలుపుగా మారుతోంది. ఈ సందర్భంగా గురువారం ఫిర్జాదిగూడ, బోడుప్పల్ లో సంస్కార్ ది – లైఫ్ గ్రాడ్యుయేషన్ డే, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాలతో స్కూల్ ప్రాంగణం కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రీప్రైమరీ విద్యను పూర్తి చేసిన యూకేజీ విద్యార్థులు ప్రైమరీ తరగతుల్లోకి అడుగుపెడుతున్న తమ తొలి మైలురాయిని ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో చిన్నారులు ప్రత్యేక వస్త్రధారణతో వేదికపైకి వచ్చి తల్లిదండ్రుల చప్పట్ల నడుమ సర్టిఫికెట్లు అందుకున్నారు. విద్యార్థుల ఆనందోత్సాహాలతో స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాజానికి విశేష సేవలందిస్తున్న ప్రముఖ మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు. తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న పద్మమ్మ (ఎం.ఏ., ఎం.ఫిల్., పీహెచ్‌డీ), హైకోర్టు అడ్వకేట్ లక్ష్మీ శ్రీనివాసలను స్కూల్ యాజమాన్యం ఘనంగా గౌరవించింది. సంస్కార్ స్కూల్ డైరెక్టర్ & ఫౌండర్ మోహన వంశీ, మధుమతి మేడం, ప్రెసిడెంట్ అరుణా సింగ్ చేతుల మీదుగా వారికి శాలువాలు కప్పి సత్కరించారు. అలాగే ఇటీవల నిర్వహించిన మ్యాథ్ ఒలింపియాడ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పతకాలు ప్రదానం చేసి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు పోటీల్లోనూ ప్రతిభ చాటడం పట్ల స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.







## బాల్యం నుంచే విద్య క్రమశిక్షణ ముఖ్యం..

**- మోహన వంశీ సంస్కార్ స్కూల్ సీఈఓ**

ఈ సందర్భంగా సంస్కార్ స్కూల్ సీఈవో మోహన వంశీ మాట్లాడుతూ చిన్నారుల్లో బాల్యం నుంచే విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలు పెంపొందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

**విజయవాడ,మార్చి14 వెలుతురు:**

రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త గ్గి÷నైరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించుకోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దడపుట్టిస్తున్న రోడ్డు ప్రమాదాలు

**- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని వాహనదారులు**

**- వేర్వేరు ఘటనల్లో ఏడుగురు దుర్మరణం**

**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**

వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో కొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇకపోతే అతి వేగం, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం ప్రాణాలకు ప్రమాదం అని అధికారులు చెబుతున్నారు. అయితే కొంతమంది డ్రైవర్లు ఇవి ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని గంటల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో భారీ ప్రాణ నష్టం సంభవించింది. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ వద్ద ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ కొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో తండ్రీ కొడుకులు అమృత్ గౌడ్(51), రిశివర్ధన్ గౌడ్(13) తో పాటు సాయి గౌడ్(32) ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వరంగల్ జిల్లా




మామునూరు పోలీస్ స్టేషన్ సమీపంలో స్కూటీని బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రి వద్ద ఆటో, స్కూటీ ఢీకొన్న ఘటనలో శ్రీనివాస్, విజయ్ అనే ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల వద్ద ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరు డ్రైవర్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

cinema




# దురంధర్-2 ప్రీ బుకింగ్స్ జోరు

## ఉస్తాద్‌కు పోటీగా భారీగా టిక్కెట్ల అమ్మకాలు

హైదరాబాద్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ ద రివెంజ్ ' సినిమాకు ఊహించని స్థాయిలో స్పందన లభిస్తోంది. బుక్‌మైషోలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైనప్పటి నుంచి టికెట్ అమ్మకాలు ఏమాత్రం తగ్గకుండా రోజురోజుకూ మరింత పెరుగుతున్నాయి. బాలీవుడ్ సినిమా అయినప్పటికీ, టాలీవుడ్ టైర్-1 స్టార్ హీరో సినిమా తరహాలో బుకింగ్స్ ట్రెండ్ కనిపించడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. మార్చి 19న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ స్థాయిలో విడుదల కానుంది. నగరంలో ఇప్పటికే ఆ సినిమాకు రిలీజ్ ఫీవర్ నెలకొన్నప్పటికీ, దానికి ముందు రోజు అంటే మార్చి 18న ప్లాన్ చేసిన 'ధురంధర్ 2' ప్రీమియర్ షోలు కూడా భారీ స్పందనను సొంతం చేసుకుంటున్నాయి. ప్రస్తుతం నగరంలోని ప్రముఖ మల్టీప్లెక్స్‌లలో టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలిలోని ఏఎంబీ సినిమాస్‌లో ప్రీమియర్ షోలు ఇప్పటికే హౌస్‌ఫుల్ అయ్యాయి. అలాగే ప్రసాద్స్ మల్టీప్లెక్స్ లో కూడా బుకింగ్స్ ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో కొనసాగుతున్నాయి. నగరంలోని మిగతా మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా టికెట్లు వేగంగా అమ్ముడవుతుండటంతో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాకి సంబంధించి కొన్ని అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సినిమా రన్‌టైమ్ దాదాపు 3 గంటల 55 నిమిషాలు ఉండటం, ప్రేక్షకులను ఆలోచనలో పడేసే సూచనలు ఉన్నాయని అంటున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఇలాంటి సినిమాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ ఈ అంశాలు ఏవీ 'ధురంధర్ 2' క్రేజ్‌ను తగ్గించలేకపోయాయి. ప్రస్తుతం కనిపిస్తున్న అడ్వాన్స్ బుకింగ్స్‌ను చూస్తే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా కంటెంట్‌పై ఉన్న హైప్ కారణంగా ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక ప్రీమియర్ షోలకే ఈ స్థాయి స్పందన లభిస్తే, విడుదల తర్వాత సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే వీకెండ్ కలెక్షన్లు భారీగా ఉండే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' బుకింగ్స్ టాలీవుడ్ స్టార్ హీరోల సినిమాల స్థాయిలో దూసుకెళ్తుండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు

## ఈవెంట్ బద్దలై పోవాలన్న హరీశ్ శంకర్


పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.




# డేట్స్ కుదరక దురంధర్ వదులుకున్నా

## సీనియర్ నటుడు అనిల్ కపూర్ వెల్లడి

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'ధురంధర్ 2' రణ్‌వీర్ సింగ్ ప్రధానపాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తాను అతిథి పాత్ర వదులుకోవాల్సి వచ్చిందని బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ సినిమాలో ఓ కీలక అతిథి పాత్ర కోసం ఆదిత్య నన్ను సంప్రదించారు. అందులో నటించాలని నేనూ కోరుకున్నా. కానీ, ఆ సమయంలో అప్పటికే మరో దర్శకుడికి డేట్స్ ఇచ్చేశాను. దీంతో 'ధురంధర్ 2'లో నటించలేకపోయాను. ఒకరికి ఇచ్చిన డేట్స్‌ను క్యాన్సిల్ చేసి.. మరో సినిమాను అంగీకరించడం సమంజసం కాదు. అందులో నటించే అవకాశం కోల్పోవడం నా దురదృష్టమే.. కానీ నా బాధ్యత ముందు ఇది చిన్న విషయం. నాకు వృత్తిపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. చిత్రపరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు. ఇచ్చిన మాట మీద నిలబడటం చాలా ముఖ్యం అని అనిల్ కపూర్ చెప్పారు. భవిష్యత్తులో ఆదిత్య సినిమాలో నటించే అవకాశం రావాలని కోరుకున్నారు. 'ధురంధర్' సూపర్ హిట్ కావడంతో దీని సీక్వెల్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ప్రీబుకింగ్స్‌లో ఈ చిత్రం హవా చూపిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం పెయిడ్ ప్రీమియర్స్, అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రూ.27 కోట్లు వసూళ్లు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకూ 5లక్షలకు పైగా టికెట్స్ సేల్ అయినట్లు తెలుస్తోంది. ఇంకా





విడుదలకు సమయం ఉండడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 9530 థియేటర్స్‌లో ఈ చిత్రం విడుదల కానుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే విడుదలై రికార్డులు బ్రేక్ చేయగా.. రెండో భాగాన్ని ఒకేసారి ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.

# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

## - అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ, - రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే





ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ

## ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి



క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనురాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.




# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

## పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com